
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28, మార్చి 2025 | 16 పేజీలు



9వ పేజీలో..

## ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఉత్తంకుమార్




## ఆధ్యాత్మిక స్ఫూర్తి సామాజిక సేవకు దీప్తి

దానాల్లో గోప్యత.. నిరుపేదలకు చేయూత

రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రాతో సామాజిక సేవ

2వ పేజీలో..

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో శాంతి, సామరస్యాలు, శాంతియుత జీవన విధానం, పరమత సహనం, ఓర్పు, నిజాయితీ తదితర మానవత్వంతో జీవించే విధానాలకు మార్గనిర్దేశం చేసిన దివ్యఖురాన్ ఈ నెలలోనే ఆవిష్కృతమైందని నమ్మి కృతజ్ఞతగా నెల రోజులపాటు వారంతా



## సన్న బియ్యం పంపిణీకి.. ముహూర్తం ఖరారు

- కొత్త కార్డులు పంపిణీ చేస్తే పెరగనున్న బియ్యం కోటా
- ఈనెల 30న హుజూర్నగర్ లో బియ్యం పంపిణీ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏప్రిల్ ఒకటి నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ
- ఇక రేషన్ బియ్యం దందాకు అడ్డుకట్ట
- ఇచ్చిన హామీ నిలుపుకుంటున్న ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) కొంతకాలంగా పేద ప్రజలు సన్న బియ్యం పంపిణీకి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీ నిలుపుకునే ముహూర్తం ఖరారు అయింది. దశాబ్ద కాలం క్రితం చౌక ధరల దుకాణాల నుండి బియ్యంతో పాటు పలు నిత్యవసర వస్తువులను పొందిన ప్రజలు ప్రస్తుతం బియ్యానికి పరిమితమయ్యారు. పంచదార, నూనె, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించేవారు. ప్రస్తుతము దొడ్డు బియ్యంతో సరిపెట్టుకుంటున్నారు. పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పశువులకు దానగా ఉపయోగించటం , బయట వ్యక్తులకు అమ్ముకోవడం జరుగుతుండేది. ఎంతోమంది దొడ్డు బియ్యం తినలేక బయట వ్యక్తులకు అమ్మటంతో బియ్యం



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10,08,829 రేషన్ కార్డులు

2 లో..




2వ పేజీలో..

## మేమింతే... తాళం తీయం...?

- ఫీల్డ్ విజిట్ పేరుతో విధులకి డుమ్మా కొడతాం..
- కుంటలు, చెరువులు కబ్జాలవుతున్న అటుగా చూడం..
- ఇది మండల నీటిపారుదల శాఖ అధికారులు తీరు
- ..పట్టించుకోని జిల్లా ఉన్నతధికారులు

మునుగోడు మార్చి 27 ప్రభాతవార్త మేమింతే కార్యాలయానికి మాకు ఇష్టం వచ్చినప్పుడు వస్తాం.. వెళ్తాము.. అసలు



## తప్పుల తక్కెడ.. తనిఖీలు ఎక్కడ?

- అడ్డగోలుగా దోచేస్తున్న వ్యాపారులు
- వినియోగదారుల జేబులోకి చిల్లులు
- చోద్యం చూస్తున్న తూనికల కొలతల శాఖ

భువనగిరి, ప్రభాతవార్త : వినియోగదారులు నిత్య నిలువు దోపిడికు గురవుతున్నారు. కొన్ని వాణిజ్య, వ్యాపార సంస్థలు తూకాలనే కాదు .. వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి రకరకాల తిరకాసులతో వినియోగదారులను నిండా ముంచుతున్నారు. సంబంధిత అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం తూకాల్లో శఠగోపం పెడుతూ ప్రజల నిండా ముంచుతున్న కొంతమంది వ్యాపారస్తులపై కొరడా ఝులిపించాల్సిన తూనికల కొలతల శాఖ అధికారులు చుట్టపు చూపుగా మొక్కుబడి తనిఖీలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

2 లో..

## సన్న బియ్యం పంపిణీకి ముహూర్తం ఖరారు

### (మొదటి పేజీ తరువాయి..)

మాఫియా తయారయింది. ఇతర రాష్ట్రాలకు సైతం రేషన్ బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడి కేసుల పాలైన అక్రమార్కులు ఎంతోమంది ఉన్నారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు బియ్యం దందా కొనసాగింది. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రేషన్ బియ్యం క్వింటాలకొద్దీ పట్టుబడటం పోలీసులు పెట్టి అందుకు బాధ్యులైన వారిని కటకటాల పాలు చేసిన సంగతి తెలిసిందే. నేటికీ రేషన్ బియ్యం దందా అక్కడక్కడ జరుగుతూనే ఉంది. ఒకవైపు పేద ప్రజల సంక్షేమాన్ని గుర్తించిన ప్రభుత్వం మరోవైపు అక్రమ రేషన్ బియ్యం మాఫియా కు అడ్డుకట్ట వేసేందుకు సన్న బియ్యం పేద ప్రజలకు చౌక ధరల దుకాణాల ద్వారా అందించాలని నిర్ణయించి బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలోనే సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో ఈనెల 30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. పౌరసర ఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వంత నియోజకవర్గమైన హుజూర్నగర్ లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో మంచి పథకానికి ప్రారంభోత్సవం చేయటము హర్షించదగ్గ విషయమని ప్రజలు అంటున్నారు. ఏప్రిల్ ఒకటి నుండి చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు సన్నబియ్యం అందజేయనున్నారు. ప్రస్తుతము బయట దుకాణాల్లో 50 నుంచి 60 రూపాయలు చెల్లించి కిలో సన్న బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో పేద ప్రజలపై మోయలేని భారం పడుతుంది. సామాన్యుడి పరిస్థితి అధ్వానంగా తయారయింది. ఈ క్రమంలోనే ప్రభుత్వము సామాన్యుల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని సన్న బియ్యం పంపిణీ చేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందని భావించింది. ఇక ప్రభుత్వము అందజేసే సన్నబియ్యం వండుకొని ప్రజలు తృప్తిగా తినవచ్చు. బయట అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేసుకునే ఇబ్బంది తప్పనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్చి నెల వివరాల ప్రకారము మొత్తంగా10,08,829 రేషన్ కార్డులు ఉన్నాయి.29,79,708 యూనిట్లు ఉన్నాయి. వీరికి ఈ నెలలో19,258.288 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. ప్రభుత్వము కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ మాసంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బియ్యం కోట పెంచాల్సి ఉంటుంది. సుమారు లక్ష వరకు రేషన్ కార్డులు కొత్తగా ఇవ్వాల్సి వస్తుంది. దీంతో 5 లక్షల వరకు యూనిట్లు పెరిగే అవకాశం ఉంటుంది. అదనంగా మరో మూడు వేల మెట్రిక్ టన్నుల బియ్యం అవసర పడుతుంది. అయినప్పటికీ సన్న ధాన్యం దిగుబడి పెరుగుతుండడంతో సన్న బియ్యం ఉత్పత్తికి డోకా ఉండదు. సన్నాలకు ప్రభుత్వము 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నందున సన్నా ల సాగు పెరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో 3,25,235 రేషన్ కార్డులు ఉన్నాయి. 9,30,223 యూనిట్లు ఉన్నాయి.5, 939.941 మెట్రిక్ టన్నుల బియ్యము కేటాయించారు. నల్లగొండ జిల్లాలో 4,66,522 రేషన్ కార్డులు ఉన్నాయి.13, 85,442 యూనిట్లు ఉన్నాయి.8,877.999 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,17,072 రేషన్ కార్డులు ఉన్నాయి.6, 64,043 యూనిట్లు ఉన్నాయి.4,240.348 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. ఏప్రిల్ లో కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తే బియ్యం కోట మరింత పెరగనుంది. పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఈ మేర కు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు పౌరసరఫరాల శాఖ అధికారులతో డీలర్లతో సమావేశాలు జిల్లా స్థాయిలో నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ నిర్వహించాలని కలెక్టర్లు ఆదేశించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు సివిల్ సప్లై అధికారులకు చౌక ధరల దుకాణాల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పండుగ వాతావరణం లో బియ్యం పంపిణీ చేసేందుకు డీలర్లు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్రంలో నెలకు రెండు లక్షల మట్టికి టన్నుల బియ్యం అవసరమని పౌరసరఫరాల శాఖ స్పష్టత ఇచ్చింది. సూర్యాపేట జిల్లాలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. ప్రస్తుతము జిల్లాలో 14 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం బియ్యం నిల్వలు ఉన్నాయి. జిల్లాలోని రేషన్ దుకాణాలకు నెలకు 5 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉండగా ప్రస్తుతము మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉంచారు. కాగా రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. సన్నధాన్యం సాగు పెరగడంతో ధరలు తగ్గుతున్నాయి. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వము ఇస్తుంది. దీంతో సన్నాల సాగు భారీగా పెరిగింది. కారణంగా ధరలు తక్కుముఖం పట్టాయి. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా దీని ప్రభావం పడిందని బియ్యం ఎగుమతి దారులు పేర్కొంటున్నారు. బోనస్కు ముందు రాష్ట్రంలో ప్రీమియం రకం సన్న బియ్యం ధరలు కిలో 60 నుంచి 70 రూపాయలు ఉండగా ప్రస్తుతం 50 నుంచి 55 రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నారు. కిలోకు 10 నుంచి 15 రూపాయలు ధర తగ్గింది. ఇక ముందు ముందు మరింత తగ్గవచ్చు అని భావిస్తున్నారు. ఉగాది పండుగ తర్వాత సన్న బియ్యం ధరలు తగ్గుతాయని భావిస్తున్నారు. 2023 ఖరీఫ్లో రాష్ట్రంలో సన్నాల సాగు 38 శాతం ఉండగా 2024 ఖరీఫ్ లో 61 శాతానికి పెరిగింది. సన్నధాన్యం ఉత్పత్తి పెరుగుతున్న కొద్దీ బియ్యం ధరలు కూడా తగుముఖం పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 30న ప్రారంభిస్తుండడంతో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. సభాస్థలి, తదితర ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు దగ్గరుండి మరీ పర్యవేక్షి స్తున్నారు. సభ విజయవంతం పై దృష్టి సారించారు. సన్న బియ్యం పంపిణీ ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రారంభం కావడం సంతోషించదగ్గ విషయమని ప్రజలు అంటున్నారు.

## తప్పుల తక్కెడ... తనిఖీలు ఎక్కడ ..?

### (మొదటి పేజీ తరువాయి..)

యాదాద్రి భువనగిరి జిల్లా రాజధానికి సమీపంలో ఉండడంతో వ్యాపారస్తులు తూనికలు, కొలతల్లో కొందరు వ్యాపారులు మోసాలకు పాల్పడుతూ ... వినియోగదారుల జేబులను గుల్ల చేస్తున్నారు. తూకాల్లో, ధరల్లో, నాణ్యతలు ఇంకా పలు రూపాల్లో చేతివాటం ప్రదర్శిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. సాధారణంగా వే్బ్రిడ్జి, తూకాలతో పాటు పెట్రోల్‌బంకుల, కిరాణా షాపుల్లో ఐరన్, హార్డ్‌వేర్ దుకాణాల్లో నిత్యం తూకాల్లో శఠగోపం పెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎవరైనా ధైర్య సాహసాలు చేసి తూకాల్లో మోసం జరుగుతుందని లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తే తప్ప తూనికలు, కొలతల శాఖ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కేవలం జిల్లాలో సంవత్సరానికి ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సి న తూకాల బాట్లకు స్టాంపింగ్ చేసే కోణం వైపు దృష్టి సారిస్తున్నారే తప్ప వినియోగదారులను నిండా ముంచుతున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించడానికి సాహసం చేయకపోవడం వెను ఉన్న ఆంతర్యం ఏమిటని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా పండ్ల వ్యాపారి నుంచి మొదలుకొని వే్బ్రిడ్జిల వరకు నిత్యం నిలువు దోపిడికి వినియోగదారులు గురవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదు.

**–దోపిడిలు జరుగుతుంది ఇలా ..?**

సాధారణంగా ఎలక్ట్రానిక్ క్వాంటాలను ఏర్పాటు చేయాలి. సమతలంగా లేకున్నా ... ఒకవైపు ఎత్తుగా, మరోవైపు పల్లగా ఉన్నా తప్పుడు తూకం చూపిస్తుంది. ఇది తెలియక కొందరు మోసం చేసే ఉద్దేశ్యంతోని మరికొందరు వ్యాపారులు క్వాంటాలను తప్పుగా అమర్చుతున్నారు. ఎలక్ట్రానిక్ క్వాంటాల్లో బరువు తూచే విధానాన్ని సవరించేందుకు మోడ్ ఆప్షన్ ఉంటుంది. దీనిని కొంతమంది వ్యాపారస్తులు దుర్వినియోగం చేసి తప్పుడు తూకాలకు పాల్పడుతున్నారు. ఎలక్ట్రానిక్ క్వాంటాలపై నేరుగా తూకం వేయలేని సరుకులు, వస్తువుల కోసం క్వాంటాపై ఏదైనా గుట్ట, పల్లెం వంటివి పెట్టి దానిలో తూకం వేస్తారు. అలాంటప్పుడు క్వాంటాలో బరువు జీరో సెట్టింగ్‌కు మార్చుతారు. దీనితో ఆ బుట్ట, పల్లెం బరువు కూడా కలిసిపోయి సున్నగా చూపిస్తుంది. అయితే తరువాత ఇతర వస్తువులను తూకం వేసేటప్పుడు, ఆ బుట్ట, పల్లెం తీసేసినా తిరిగి బరువును జీరో సెట్టింగ్‌గా మార్చడం లేదు. సాధారణ టేబుల్ మీద త్రాస్‌లో తూకం (బాట్లు), సరుకులు పెట్టే ప్లేట్‌ల కింద ఉండే సెట్టింగ్‌ను అటు ఇటు జరపడం ద్వారా తక్కువ తూకం వచ్చేలా చేస్తున్నారు.

**–గృహనిర్మాణ కొనుగోలు సామాగ్రిలో ..**

స్టీల్ కొనుగోలు చేసే సమయంలో కొంతమంది వ్యాపారులు టన్నుకు 10 నుంచి 20 కిలోల వరకు బరువు తగ్గేలా క్వాంటాలో మార్పులు, చేర్పులు చేసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎక్కువ సరుకు కొనుగోలు చేసినప్పుడు మరో యంత్రంపై తూకం వేయించుకుని చెక్ చేసుకోవాలి. కొన్ని వే్బ్రిడ్జి క్వాంటాలో సైతం తూకాల మోసాలకు పాల్పడు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో కొంత మంది క్వాంటాల వ్యాపారులు రైస్‌మిల్లులతో కుమ్మక్కై ధాన్యం తీసుకువస్తున్న ట్రాక్టర్‌లో తూ కం హెచ్చుతగ్గులు చేస్తూ రైస్‌మిల్లు వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**–పెట్రోల్‌బంకుల వద్ద ...**

హడావుడిగా పెట్రోల్‌పోయించుకునే వారు వాహనాల్లో నింపే ముందు మీటర్ సున్నా చూపుతుందో .. లేదో గమనించాలి. ఒకరికి పెట్రోల్ కొట్టిన తరువాత పంప్ నాజిల్‌కు పెట్టకుండా మరొకరికి పెట్రోల్ కొట్టడం, వేగంగా కొట్టడం ద్వారా మోసాలు జరిగే అవకాశాలు ఉన్నాయనే ఆరోపణలు లేకపోలేదు. మీటర్‌లు నమోదు చేసి గన్ హ్యాండిల్‌ను నొక్కి పెట్టడం మొదలు పెట్టాక, దానిలోని పెట్రోల్ అయిపోయే వరకు హ్యాండిల్‌ను వదలకుండా చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కాగా ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖనిజ సంపద పుష్కలంగా ఉండడంతో కంకరను తూకాలు వేసే సందర్భాల్లో కొంతమంది క్రషర్ యజమానులు నిలువు దోపిడికి పాల్పడుతున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. ఒకవైపు తూకంలో, మరొకవైపు నాణ్యతలో తూకాల్లో శఠగోపం పెడుతున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సి న తూనికల, కొలతల శాఖ కార్యాలయంలో జిల్లా పరిధిలో ఒకే ఒక్క అధికారి ఉండడంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**–కొసమెరుపు**

కొంతమంది రైస్‌మిల్లర్లు, పెట్రోల్‌బంకుల నిర్వహకులు, వే్బ్రిడ్జి నిర్వహకుల్లో కొంతమంది తూకాల్లో శఠగోపం పెడుతున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు దాడులు చేయడానికి వెళ్లే తూనికల కొలతల అధికారులనే రాజీ కుదుర్చుకోవాలని జిల్లా పరిధిలోని ఒక కీలక అధికారి ఒత్తిడి తీసుకుని వస్తుండడం గమనార్హం. వాస్తవంగా అక్రమార్కులపై కొరడా ఝులిపించే అధికారులకు అండగా నిలవాల్సి న జిల్లా స్థాయి ఉన్నతాధికారి అక్రమార్కులకే అండగా నిలవడంతో పాటు కేసులు నమోదు చేయవద్దంటూ రాజీ మార్గం కుదుర్చుకోవాలంటూ ఉచిత సలహాలు ఇస్తుండడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**–ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తాం**

**–కే.వెంకటేశ్వర్లు, జిల్లా తూనికల, కొలతల అధికారి**

తప్పుడు తూకాలతో వినియోగదారులను మోసం చేస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా తూనికల, కొలతల అధికారి కే.వెంకటేశ్వర్లు తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం వరకు జిల్లాలో 108 కేసులు నమోదు చేసి రూ.9,60,000లను జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ అవకతవకలు జరిగినా బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక స్ఫూర్తి.. సామాజిక సేవకు దీప్తి

### (మొదటి పేజీ తరువాయి..)

కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ దానధర్మాలకు ప్రాధాన్యత ఇస్తారు. తమ రోజు వారీ కార్యక్రమాలు విధులు నిర్వర్తిస్తూనే ఈ మాసమంతా ఆధ్యాత్మిక జీవితం గడపటానికి అత్యంత ప్రాధాన్యమిస్తారు. సర్వ మానవులు సమానమని, సమాజంలో ధనిక, పేద తేడా లేకుండా జీవించాలని భావిస్తూ నిరుపేదలు సైతం సుఖసంతోషాలతో జీవితాలను గడపాలని యోచనతో దానధర్మాలు ఈ నెలలోనే ఎక్కువగా చేస్తుంటారు. ఆర్థిక స్తోమత ఉన్న ముస్లింలంతా తమ సంపాదనలో నిర్ణీత మొతాన్ని పేదరికంతో అల్లాడుతున్న వారికి గోప్యతను పాటిస్తూ అందజేయాలి. దానధర్మాలు కుడి చేత్తో చేస్తే ఎడమ చేతికి సైతం తెలియకుండా వేయాలని హదీస్ ప్రబోధం మేరకు అర్హులైన వీరు పేదలకు అందజేస్తుంటారు. రోజువారీ ప్రార్థనలకు తోడు రాత్రి ప్రత్యేక ప్రార్థన (తరావి) లోనూ దివ్య ఖురాన్ చదువుతారు.

**జకాత్ ఫండ్ ఇలా..**

ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన ఏడాది సంపాదనలో ఖర్చులు పోనూ మిగతా దానిలో 40వ భాగం అంటే రెండున్నర శాతం నిరుపేదలకు దానం చేయాలి. వాణిజ్య పరంగా కొనుగోలు చేసిన స్థిరాస్తులు, చరాస్థుల పైన సైతం ఈ మేరకు కేటాయించి దాన ధర్మాలు చేయాలనే నిబంధన ఉంది. ఇంట్లో ఏడున్నర తులాల బంగారు నగలున్నా లేదా యాభై రెండు తులాల వెండి నగలున్నా.. వీటికి సమానమైన నగదు నిల్వలు ఉన్నా కూడా ఈ మేరకు కేటాయించి దాన ధర్మాలకు వినియోగించాల్సి ఉంటుంది. దీన్ని జకాత్ అంటారు. ఇలా కేటాయించిన జకాత్ నిధులను కొందరు నేరుగా వారే పేదలు అందిస్తుండగా, కొందరు సఫాబైతుల్మాల్, హామీద్, హ్యూమన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ దారుల్ అన్సార్ తదితర స్వచ్ఛంద సంస్థం ద్వారా నిరుపేదలకు అందేలా చూస్తారు. కొందరేమో ధార్మిక విద్య చదువుతున్న పేద విద్యార్థులను ఎంపిక చేసుకొని వారి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు వారి ఖర్చులను జకాత్ నిధులు ద్వారా భరిస్తారు. పేద యువతుల వివాహాలకు కూడా ఖర్చు చేస్తుంటారు. రెండున్నర శాతంను దానం చేయాలి

!! మొహమ్మద్ జహంగీర్, చిన్నకాపర్తి

ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ముస్లిం విధిగా జకాత్, ఫిత్రా గుప్తంగా అర్హులైన ముస్లింలకు దానం చేయాల్సిందే. ఖర్చులు పోనూ ఏడాది సంపాదనలో మిగులును లెక్కించి రెండున్నర శాతం దానం చేసినప్పుడే అతడి సంపాదనకు న్యాయబద్ధత కలుగుతుంది. లేకుంటే అది అతను అక్రమ సంపాదనగా పరిగణించబడుతుంది.

## మేమింతే... తాళం తీయం...?

### (మొదటి పేజీ తరువాయి..)

మేం ఆఫీస్ కి రాకుండా ఫీల్డ్ విజిట్ పేరుతో విధులకు డుమ్మకొట్టి తిరుగుతాం.. నల్గొండ జిల్లా మునుగోడు మండల నీటిపారుదల శాఖ ఉపకార నిర్వహక ఇంజనీర్ సబ్ కార్యాలయం గేటు,తలుపులకు తాళం తీయకుండా బోసిపోయిన దర్శనమిస్తున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది.. మేం ప్రభుత్వ ఉద్యోగులం మమ్ములను ఎవరేం చేస్తారనే ధీమానో లేక అధికార పార్టీ నాయకులు అండగా ఉన్నారని భరోసానో ఏమో తెలియదు గానీ గత 15 రోజులుగా నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం అసలు కార్యాలయానికి వచ్చిందే లేదు.. అయినా జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలకు తావునిస్తున్నాయి. మండలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన కాలువలు, కుంటలు మాయమవుతున్నాయని, కొంతమంది భూ బకాసురులు చెరువులు కబ్జా చేస్తున్నారని "ప్రభాత వార్త"పత్రిక కథనాల ద్వారా తెలిపిన నీటిపారుదల శాఖ అధికారులు మాకెందుకులే అసలే ఎండాకాలం ఎండలో మడిపోతామని పట్టింపు లేకుండా నిద్ర మబ్బులో ఉన్నారు. కొందరు స్వార్థపరులు ప్రభుత్వ కుంటలో అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి వస్తే అధికారులు ఆఫీస్ లో కనిపించడం లేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటెండర్ ద్వారా అధికారుల ఫోన్ నెంబర్ తెలుసుకొని ఫోన్ చేస్తే నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చి ఫోన్ చేయండి అంటూ నిరక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా ఫిర్యాదుదారులను నల్లగొండకు రప్పించుకుంటున్నారు. అసలు కుంటల బాధ్యత మాది కాదని రెవెన్యూ అధికారులదే అంటూ వెళ్లి వాళ్ళని కలవండి అని తప్పించుకుంటున్నారు. సబ్ ఇంజనీర్లుగా పని చేసే అధికారులు సైతం ఫీల్డ్ పేరుతో తమ సొంత కార్యకలాపాలని చక్కబెట్టుకుంటున్నారని మండలంలో నిత్యం ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు బయటకు వెళ్లే ముందు మినిట్ బుక్కులు అప్డేట్స్ చేయాల్సి న వివరాలు కూడా అందుబాటులో ఉంచడం లేదని ప్రజలు గమనించదగ్గ విషయం. ఏదైనా సమస్య కోసం అధికారులను ప్రసన్నం చేసుకోవాలంటే ఫోన్ ద్వారా మాత్రమే సాధ్యమయ్యే పరిస్థితులు ఉన్నాయని సర్వత్ర ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో దృష్టి పెట్టి కార్యాలయానికి తాళం తీయకుండా సమయపాలన పాటించకుండా పిల్డ్ విజిట్ పేరుతో తమ సొంత పనులు చూసుకుంటున్నా పని దొంగ అదికారుల భరతం పట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తిప్పర్తి తాహశిల్దార్ కు సన్మానం

మార్చి 27 ప్రభాతవార్త తిప్పర్తి

ఇటీవల తిప్పర్తి నూతన తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి పరశురాములు ను తిప్పర్తి మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు చెదురుపల్లి లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలుపరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెమలి శ్రీనివాస్ రెడ్డి. కారే శ్రీనివాస్. ఆదిముల సురేష్ మండల రేషన్ డీలర్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

పెద్దవూర మార్చి 27 ప్రభాత వార్త



ఎంపీపీ ఎస్ పెద్దవూర లో స్వపరి పాలన దినోత్సవంను గురువారం నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా జి మోక్ష జిల్లా కలెక్టర్ గా ఈ భాను శ్రీ డీఈవోగా ఎండి ఇంతియాజ్ ఎం ఈ ఓ గా ఎన్ దీపిక ఎంపీడీవో గా ఈ బ్లెస్సింగ్ పీడీగా, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు మండల విద్యాధికారి తరి రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ లక్ష్మీ మ్రప్రభ, ఉపాధ్యా యులు వై వెంకటరమణ పి బ్యులా, జై చంద్రమోళి, పి రాములు, వై నరేందర్, బి మహేష్, బి సబార్డినేట్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కోట మైసమ్మ గుడి హుండీ లెక్కింపు.

నిడమనూరు ప్రభాతవార్త మార్చి 27

మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామ పంచాయతీలో ఉన్న కోట మైసమ్మ గుడి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం ఉదయం 9 గంటలకు లెక్కించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయంపై లెక్కింపు కార్యక్రమానికి దేవదాయశాఖ అధికారులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## చందంపేట తాసిల్దార్ శ్రీనివాస్ బదిలీ

చందంపేట ప్రభాత వార్త 26



చందంపేట తాసిల్దార్ శ్రీనివాస్ పెద్దవుర బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు ఒక తాసిల్దార్ కాకుండా పదవ తరగతి విద్యార్థులకు కస్తూరిబా పాఠశాలలో టీచర్ ఆంగ్ల పండిట్ గా విద్యార్థులకు బోధించారు అనేక భూ సమస్యలను గురించి పోరాడారు చందంపేట ఎమ్మార్వోగా ఇక్కడే పనిచేసిన డీ టి పనిచేసిన గోవర్ధన్ రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

డిండి, మార్చి 27, ప్రభాతవార్త

14 వ విడత సామాజిక తనిఖీ లో భాగంగా ఈరోజు గుండ్లపల్లి మండలము నందు ఉపాధి హామీ పథకంలో ఆర్థిక సంవత్సరం 2023 నుండి 2024 వరకు జరిగిన పనుల మీద తేదీ 18.03.2025 నుండి 26.03.2025 వరకు మండలములోని అన్ని గ్రామాలలో అన్ని పనులను పరిశీలించి తయారు చేసిన నివేదికలను ప్రతీ గ్రామ సభలు నిర్వహించిన నివేదికలను 27.03.2025 న మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించడం జరిగింది. అట్టి నివేదికల మీద నల్గొండ నుండి వచ్చిన అడిషనల్ డి ఆర్ డి ఓ నివేదికలపై నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఈ యెక్క కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్వీవెంకన్న డి విఓ. వేణు గోపాల్ దేవరకొండ క్లస్టర్ ఏపీ డి యామిని , ఏపీవో ఇన్చార్జ్ రాజు ఎస్ఆర్పి లు వెంకన్న మరియు అశోక్ , మండల ములోని వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ బృందం పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

....బైకని రాములు

**చింతపల్లి,27మార్చి,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాంటే త్వరలో జరుగనున్న మంత్రివర్గ విస్తరణలో గిరిజన శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకని రాములు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిప్రధాత ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిదంగా ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడా సామాజిక వర్గానికి ప్రాతినిధ్యంలేదని, గిరిజన సామాజిక వర్గానికి చెందిన బాలునాయక్ ఉన్నారు కనుక వారికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## వడ్డెర గూడెంలో ఘనంగా ఈదమ్మ బోనాలు...

అమ్మవారికి ఊరంతా బోనాలు సమర్పణ...



**డిండి, మార్చి 27, ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామంలో ప్రతి ఏడాది కన్నుల పండగలా వడ్డెరలు భక్తి,శ్రద్ధలతో జరుపుకొనే ఈదమ్మ తల్లి బోనాల పండగ ఈ సంవత్సరం కూడా గురువారం ఘనంగా నిర్వహించారు. ఊరి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో భారీ జనసందోహం నడుమ పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరంతా బేదాభి ప్రాయాలు లేకుండా ఏక తాటిపై ఈ పండగను జరుపుకోవడం విశేషం. చిరకాలం తమపై అమ్మవారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఉండాలని పాడి పంటలతో, అన్నివిధాల ప్రజలు బాగుండేలా ఆశీర్వదించాలని గ్రామ పెద్దలు ఈదమ్మా తల్లికి పూజలు నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓర్సు . ముత్యాలు, మాజీ ఎంపీటీసీ ఓర్సు అంజయ్య, బత్తుల శ్రీను, వెంకటయ్య, సర్పంచ్ వెంకటయ్య, తిరుపతయ్య, జగన్, వెంకటేశ్, వెంకటయ్య, గణేష్, లక్ష్మీనారాయణ, రాములు, సహదేవ్, రమేష్, బుచ్చయ్య, పెద్ద వెంకటయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

చండూరు,27మార్చి,ప్రభాతవార్త:

ద్విచక్రవాహనంఅదుపుతప్పి ప్రమాదానికి గురికావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మండలం లోని పాపిరెడ్డిగూడెం గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ వై. వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం..నాంపల్లి మండలం, దొరనిగడ్డ, జాన్‌తండ గ్రామానికి చెందిన మెగవత్ భాస్కర్ (40) తన వాహనంపై బంగారుగడ్డ గ్రామంనుండి తన స్వగ్రామానికి వెళుతుండగా, మార్గమధ్యలో పాపిరెడ్డిగూడెం గ్రామ శివారులోని కల్వర్టు వద్ద వాహనం అదుపుతప్పి కిందపడటంతో తీవ్రగాయాలు అయి చనిపోయినట్లు ,మృతుని భార్య మెగావత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ట్రాక్టర్ ,ఆటో ఢీ,

ఒకరు మృతి,

నిరక్ష ్యప్ల డ్రైవింగ్ కారణంగా ప్రమాదం

చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

చింతలపాలెం ప్రభాతవార్త మార్చి 27



మండలంలోని గాంధీ నగర్ తండా వద్ద గురువారం ఉదయం 7 గంటల సమయంలో మిర్చి లోడు ట్రాక్టర్ , న్యూస్ పేపర్ ఆటో ను ఢీకొట్టింది, దీనితో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఎస్సై అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..దొండపాడు వైపు నుండి చింతలపాలెం వైపుకు న్యూస్ పేపర్ వేస్తున్న ఆటో వెళ్తుండగా , ఎదురుగా మిర్చి లోడు వేసుకొని అతి వేగంతో నిరక్ష ్యంగా వస్తున్న ట్రాక్టర్ ఆటోను బలంగా ఢీ కొట్టిందన్నారు.. దీనితో ఆటో డ్రైవర్ తాటికొండ నగేష్ తలకు బలమైన గాయం కావడం జరిగిందన్నారు..దీనితో వెంటనే 108 వాహనం ద్వారా గాయాలైన నగేష్ ను హుజర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ముందుగా వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ,చికిత్స జరుగుతుండగా మృతి చెందాడనీ, ఎస్సై తెలిపారు..ఇట్టి ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ వివరాలు తెలుసుకోనగా అట్టి డ్రైవర్ పేరు అజ్మీర గాంధీ అని తెలిసిందన్నారు. ఇట్టి ట్రాక్టర్ కు నెంబర్ లేదని తెలిపారు. మృతుడు మేనల్లుడు బిక్కుమల్ల ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

## కేంద్ర జౌలి శాఖ మంత్రికి పోచంపల్లి చేనేత కార్మికుల సమస్యలపై లేఖ రాసిన ఎంపీ చామల

**.. భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** కేంద్ర జౌలి శాఖ మంత్రికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేనేత కార్మికుల సమస్యలపై గురువారం లేఖ రాశారు. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొన్నారు. ఇక్కత్ హ్యాండ్ లూమ్‌లో జరుగుతున్న నకిలీని నివారించాలి..తెలంగాణ రాష్ట్రంలోని 30,000 వేల చేనేత లలో 15,000 వేల చేనేతలు పోచంపల్లి ఇక్కత్ చీరలను ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా 50,000 వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుంది. 2000 సంవత్సరం నుంచి ఈ డూప్లికేట్ చీరలు, వస్త్రాల తయారీ మొదలైంది. గత పదేళ్ల నుంచి పోచంపల్లి ఇక్కత్ చేనేత మార్కెట్ లు ఈ నకిలీ చీరలు వెదజల్లుతున్నాయి. పోచంపల్లి చుట్టుపక్కల 40 గ్రామాల్లో సుమారు 15,000 వేల చేనేత లు రూ. 1,000 కోట్లు ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కత్ చీరల డూప్లికేషన్ వల్ల పోచంపల్లి మార్కెట్ దెబ్బతింటుంది. చేనేత కార్మికుల జీవనోపాధి పోతుంది. రూ. 10,000 వేల విలువైన పోచంపల్లి చేనేత పట్టు చీరను



రూ.600లకు మాత్రమే నకిలీ చేస్తున్నారు దీంతో పోచంపల్లిలోని నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు తయారు చేసిన డిజైన్లను వారం రోజుల్లోనే మిల్లు యజమానులు కాపీ కొట్టి మార్కెట్లలో డూప్లికేట్ ఇక్కత్ చీరలను ప్రవేశపెడుతున్నారు. దీంతో అసలు పోచంపల్లి పట్టు, కాటన్ చీరలకు డిమాండ్ తగ్గింది. 2004 సంవత్సరంలో మేధో సంపత్తి హక్కుల ఐపిఆర్ చట్టం ద్వారా పోచంపల్లి ఇక్కత్ డిజైన్‌లు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీజిఐఆర్ కింద నమోదుకు రక్షణ లేకుండా పోయింది. వేలాది మంది చేనేత కార్మికుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. నేత కార్మికులు జీవనోపాధి కోసం ఇతర వృత్తులు మరియు నగరాలకు వలస వెళ్తున్నారు. నైపుణ్యం లేని పనులు చేస్తున్నారు. డీస్కిల్లింగ్ జరుగుతుంది. జీవోఐ భారతదేశం ఒక వైపు నైపుణ్యం కలిగి ఉంది, మరోవైపు నైపుణ్యం లేని పని కోసం నైపుణ్యం కలిగిన చేనేత నేత ఉన్నాడు. పోచంపల్లి ఇక్కత్ చీరల నకిలీలను నిరోధించేందుకు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఈ ఫండ్ ద్వారా వచ్చే వడ్డీతో ఒరిజినల్ పోచంపల్లి చేనేత చీరలను ట్యాగ్ చేయాలి. టీవీ సోషల్ మీడియా, హోర్డింగ్స్ మొదలైన వాటిలో బ్రాండ్ అంబాసిడర్ ద్వారా ఆ ట్యాగ్ విస్తృతంగా ప్రచారం చేయబడాలి, డూప్లికేట్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చూడాలి అని కేంద్ర మంత్రిని కోరడం జరిగింది. ఇట్టి లేఖ కు కేంద్ర మంత్రి బదులు ఇస్తూ తక్షణ చర్యల కోరకు సంబంధిత శాఖకు పంపండం జరిగింది అని తెలిపారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం



*కోదాడ, మార్చి 27, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ దశరథ నాయక్ గురువారం తెలిపారు. కాగా వైద్య శిబిరం ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం పరిశీలించారు. గర్భాశయం, బ్రెస్ట్, లంగ్స్ ,జీర్ణాశయం సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, డాక్టర్లు, శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

*అనంతగిరి మార్చి 27 ప్రభాత వార్త:*



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎా ం ౕ శా ల ల ్లో ప్రమాదకరంగా ఉన్న అధికారులు మాత్రం వ ట్టిం చు కో వ డం లేదు. పాఠశాల గోడకు ఆనుకొని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఇలాంటి కంచ ఏర్పాటు చేయకుండా వదిలేయడం పట్ల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ ఉంది. సంబంధిత అధికారులకు విద్యుత్ బిల్లులను వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పాఠశాల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ని సరి చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు కంచెను ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## ఉత్తమ్ పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలి

*కోదాడ, మార్చి 27, ప్రభాతవార్త:*



కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు మాజీ కౌన్సిలర్లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మవతి రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అత్యధిక మెజారిటీతో కోదాడ నుండి విజయం సాధించింది అన్నారు. ఎమ్మెల్యేగా అహర్నిశలు కష్టపడుతూ కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు అభివృద్ధితో పాటు నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అత్యధిక మెజారిటీతో కోదాడ నుండి గెలుపొందిన తమ ఎమ్మెల్యేకు ఈసారి జరగనున్న మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, తీపిరి శెట్టి రాజు, కర్రి సుబ్బారావు, కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, షఫీ, షాబుద్దీన్, కైలా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ క్షీరాభిషేకం



*నడిగూడెం, మార్చి 27, ప్రభాతవార్త:*

మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ సాధించుకొని శాసనసభలో బిల్లు ఆమోదం పొందడం జరిగిందని మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే సాధించగలిగామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం స్థానికంగా మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ కి క్షీ రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు గంటే పంగు విక్రమ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు ఆమోదించటం పట్ల ప్రభుత్వానికి తెలిపారు. మాదిగలు ఐక్యతతో ఉద్యమించి సమస్యను సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైకులు బాణాల వెంకన్న ,అనిల్, వెంకన్న, శివకృష్ణ బాబు కోటయ్య నరేష్ మహేష్ గోపి లింగయ్య పండు సన్నీ సాయి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో కోదాడ విద్యార్థి ప్రతిభ.



*కోదాడ, మార్చ్ 27, ప్రభాతవార్త:*

ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్థానిక ఎలైట్ క్రియేటివ్ స్కూల్ విద్యార్థిని షేక్ జాస్మిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో ప్రవేశానికై అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోటి సీతాలక్షి ౄ, డైరెక్టర్ వేదంతరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యాపక సిబ్బందితో కలిసి విద్యార్థిని తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా పట్టణంలోని తమ పాఠశాలలు శ్రీ స్కూల్, ఎలైట్ క్రియేటివ్ స్కూల్ నుంచి ఎంతోమంది విద్యార్థులు నవోదయ, సైనిక పాఠశాలల్లో ప్రవేశాలకై సీట్లు సాధించారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు.

## ప్రాంగణ ఎంపికలలో 31 మంది విద్యార్థులు ఎంపిక



*కోదాడ, మార్చ్ 27, ప్రభాతవార్త:*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 25న జరిగిన ప్రాంగణ ఎంపికలలో కళాశాలకు చెందిన 31 మంది విద్యార్థినిలు ఉద్యోగాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .స్కిల్ ఇంటెన్ కంపెనీ చేపట్టిన ప్రాంగణ ఎంపికలలో 31 మంది సెలెక్ట్ అయినట్లు, సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 5.2 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ , కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు లు అభినందించారు. మార్చి 2025 లో జరిగిన ఈ డ్రైవ్ లో 31 మంది సెలెక్ట్ అయినా ఏప్రిల్ 04 తారీఖున కంపెనీలో జాయిన్ అవ్వాలి అని కంపెనీ హెచ్ ఆర్ ఆఫర్ లెటర్స్ మెయిల్ ద్వారా పంపినట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపికలకు కృషిచేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ అజాజ్, అధ్యాపకులను యాజమాన్యం అభినందించింది.

## సర్వసభ్య సమావేశం

*నడిగూడెం, మార్చి 27, ప్రభాతవార్త:*

నడిగూడెం వ్యవసాయ పరపతి సహకార సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశం సర్వజన సదస్సు నేడు రత్నవరం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు సంఘం చైర్మన్ కొల్లు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులందరూ కూడా సమావేశంలో పాల్గొని సంఘ అభివృద్ధికి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.




## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*నడిగూడెం, మార్చి 27, ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటీ అమలు చేయకుండా నిరక్ష ్యం వహిస్తున్నారని నడిగూడెం మండల బిజెపి అధ్యక్షులు బండారు వీరబాబు అన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులకు, ఎంపీటీసీలకు , వార్డు సభ్యులకు, బిజెపి పార్టీ , పై పార్టీ ఆదేశాల మేరకుపోటీ చేస్తుందని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలపాలన్నారు. గ్రామాల్లో బిజెపి బలపడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

## కార్మికుడు మృతికి సంతాపం



*నడిగూడెం, మార్చి 25, ప్రభాతవార్త:*

నడిగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుడు దేవరంగుల ఎల్లయ్య అకాల మృతి చెందడంతో ఆ సంఘం నాయకులు సంతాపం తెలిపారు. పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ ఎల్లయ మృతి సంఘానికి తీరనిలోటని సంఘం కార్యదర్శిగా తన సేవలు మరువలేని అని గుర్తు చేశారు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని వెల్ఫేర్ బోర్డు నిధులను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ బోర్డు క్లైమ్ లకు తక్షణమే నిధులు కేటాయించాలని, ప్రస్తుత ఇస్తున్న ప్రమాద బీమా 6 లక్షలను 10 లక్షలకు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్షణం ఐదు లక్షలగా చేయాలని, ప్రసూతి పెళ్లి కానుక దాన సంస్కారాలకు ఇచ్చే 30 వేలను లక్ష రూపాయలుగా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి చల్లా జయకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు తిరుమలేష్, వల్లెపు శ్రీనివాస్, ఒగ్గు సైదులు, జడ్డు బాలశౌరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ ఉపేందర్, నూసిన వెంకన్న, గుంజ వెంకన్న, గోలి వీరబాబు, నోసిన సోమయ్య, రమేష్, రాములు, నార్ల శ్రీను, గొల్లపూడి వెంకన్న, రామకృష్ణ మహమ్మద్ గణేష్ నకరికంటి అంజయ్య ప్రవీణు కర్ణాకర్ అంజి శ్రీను మోసిన తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చివేయాలి

*నడిగూడెం, మార్చి 27, ప్రభాతవార్త:*



బృందావనపురం గ్రామంలో బొడ్డు లచ్చయ్య ఇంటి వ ఖ ం ద ్ర ప్రమాదకరంగా ఉన్న ఇంకుడు గుంతని వెంటనే పూడ్చి వేయాలి అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. గురువారం బృందావనపురం గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న గుంటని గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించి చిన్నపిల్లలు, మూగజీవాలు కుంటలో పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందని అందుకే సంబంధిత అధికారులు స్పందించి గుంటని మూసివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు ముసుకు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ, చేపల అశోక్, వెంకటేశ్వర్లు, కొండ నరసమ్మ, బొడ్డు ప్రమీల, కాసాని కృష్ణవేణి, కొండా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవెల్లి జూలూరు మూసి బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

*బీబీనగర్, మార్చి 27 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని రుద్రవెల్లి జూలూరు మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన మూసి బ్రిడ్జి పనులకు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రుద్రవెల్లి జూలూరు మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనుల వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం మొదటిసారి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ సమయంలో బీబీనగర్ నుండి పోచంపల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారిని వెడల్పు చేసే పనిలో భాగంగా రుద్రవెల్లి జూలూరు మధ్యన మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన జరిపి కొన్ని పిల్లర్స్ వరకు మాత్రమే పనులు చేసి అర్ధాంతరంగా పనులు ఆపేశారని అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మూసీ ప్రవాహం ఎక్కువైన సందర్భంలో ప్రస్తుతం ఉన్న లోలెవెల్ బ్రిడ్జి పై మూసీ నీళ్లు ధాటిగా వెళ్లడంతో బీబీనగర్ నుండి పోచంపల్లి వెళ్లేటువంటి ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని, రాకపోకలు పూర్తిగా




బంద్ కావడంతో పది, పదిహేను కిలోమీటర్లు చుట్టూ తిరిగి గమ్యస్థానాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయినా నేటికీ ఇట్టి బ్రిడ్జి పనులను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగినన్ని నిధులు మంజూరు చేసి సత్వరమే బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ ఉమర్, మండల కమిటీ సభ్యులు మేకల బాబు, నాయకులు సిలువేరు రమేష్, మేకల వెంకటేశం, మన్నె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నీరు చెరువులో కలపడం అమానుషం

*బీబీనగర్, మార్చి 27 ప్రభాతవార్త:*
ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత బీబీనగర్ పెద్ద చెరువుని పర్యాటక కేంద్రంగా, మినీ ట్యాంక్ బాండ్ గా తీర్చి దిద్దుతానని, చెరువులో కలుస్తున్నటువంటి డ్రైనేజీ మురుగు కాలువను దారి మళ్లించే కార్యక్రమం చేపడతానని హామీఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు పరచడంలో భువనగిరి ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ విమర్శించారు. బీబీనగర్ చెరువులో కలుస్తున్న మురుగునీరు కాలువను అరికట్టడంలో ఘోరంగా విఫలమైనదని ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ గురువారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చెరువులో కలుస్తున్న మురుగునీటి కాలువలను పరిశీలించారు. అనంతరం పాదయాత్ర చేసి డ్రైనేజీ డైవర్షన్ కొరకు నిధులు సాధించడంలో ఎమ్మెల్యే వైఫల్యాన్ని ప్రజలకు వివరించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చుట్టూ ఇరవై గ్రామాలకు భూగర్భ జలాలు అందిస్తూ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న బీబీనగర్ పెద్ద చెరువును కాలుష్యం భారీ నుండి



కాపాడడంలో ఎమ్మెల్యే బాధ్యతారాహితంగా ప్రవర్తించడాన్ని ఈ సందర్భంగా ప్రశ్నించారు. బీబీనగర్ చెరువు కాలుష్యాన్ని అరికట్టడానికి వెంటనే తగిన నిధులు కేటాయించి డైవర్షన్ కాలువలను నిర్మించాలని, హామీ ఇచ్చిన విధంగా బీబీనగర్ పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటకు తగిన నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు, మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి మ్మ శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ మ్మనారాయణ, కృష్ణ, శ్రీనివాస్, నరేష్, నరహరి, వంగరి పరాకుశం, కుశంగల మురళి, బోయిన్ కృష్ణ, పంజాల ఈశ్వర్ గౌడ్, శ్రీనివాస్, నరేష్, శ్రీకాంత్, ముత్తోజు అశోక్ చారి,, సోం శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ నాయకులు మహమ్మద్ హుస్సేన్ హుస్సేన్ తదితరులు

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి రూరల్ మార్చి 27 ప్రభాతవార్త*
:యాదాద్రి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు జిల్లా ఉపాధి కల్పన శాఖా వారి ఆధ్వర్యంలో వారు 200 పోస్టులకు ఈనెల 29న ఇంటర్వ్యూ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. సాహితి గురువారం తెలిపారు. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయోడేటా లేదా రెస్యూమ్ తో పాటు, విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, రూమ్ నెంబర్ నెం8, మొదటి అంతస్తు, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము, జిల్లా కల్లెక్టరేట్ నందు తేది 29 న ఉదయం 11గం.లకు, ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందిగా కోరారు.

## దరఖాస్తు గడవు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ

*భువనగిరి రూరల్ మార్చి 27 ప్రభాతవార్త*
:పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు 2024 25విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యందు చదువుచున్న యస్ సి, యస్ టి,బి సి,ఈబి సి,మైనారిటీ విద్యార్థినీ,విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు (ఫ్రెష్, రెన్యువల్) కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ గడువు పొడిగించిందని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) డి.కె. వసంతకుమారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 100 పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు నమోదు చేసుకొనుటకు మే31 వరకు గడువు పెంచినట్లు తెలిపారు,అదే విధంగా కళాశాల యాజమాన్యాలు ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ 100 జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థినీ / విద్యార్థుల యొక్క బ్యాంక్ అకౌంట్ వివరములు తప్పనిసరిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఆధార్ కార్డులో, స్టడీ సర్టిఫికెట్స్ లో ఒకే విధమైన వివరములు కలిగి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు.

## తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ మార్చి 27 ప్రభాతవార్త*
:యుగాది పండుగ పురస్కరించుకుని త్రిమత ఏకైక గురువు ,ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి , ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైతశకం47) లను గురువారం భువనగిరి సేవా సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించి పలువురు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ, ఎస్ ఐ, రూరల్ ఎస్ ఐ, అగ్నిమాపక సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కమిషనర్, డి ఈ, ఇతర సిబ్బంది యుగాది తెలుగు క్యాలెండర్లను అందుకున్నారు. ఈ సందర్భంగా సి ఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధంగా రూపొందించడంతోపాటు, దేవాలయ సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగలు,నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి రచించడం ప్రజలు హర్షించదగ్గ విషయమని అన్నారు.కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర సభ్యులు రామకృష్ణ, లక్ష్మీ మ్మనారాయణ, లత, లలిత ధనలక్ష్మి మ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.






## ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందజేత


*బీబీనగర్, మార్చి 27 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామంలోని గల ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సుధాకర్ అన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ కానుకలను ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల సుదర్శన్, స్వామి ఎండి షరీఫ్, చోటే మియా తదితరులు ఉన్నారు.

## నిరసనల పేరుతో బిఆర్ఎస్ పార్టీ డ్రామాలు

*బీబీనగర్, మార్చి 27 ప్రభాతవార్త*



:అసమర్థతను కప్పిపుచ్చుక ునేందుకే బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు పేరుతో డ్రామా లాడుతున్నారని మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకర ులతోవ ...... బీబీనగ ర్ పట్ట్ణ కేంద్రంలో టిఆం ్ఎస్ పార్టీ నా యకులు నిరసనలు పేరుతో డ్రామాలు చేయడం సిగ్గుచేటు అని, బిఆర్ఎస్ పాలనలోని బీబీనగర్ పట్టణంలోని డ్రైనేజీ కాలువను బీబీనగర్ పెద్ద చెరువులో కలపడం జరిగిందని, లే ప్రసి కాలనీ సమీపంలోనే ఎయిమ్స్ వ్యర్థ పదార్థాలను కాల్చి వేయడం వంటి పనులు జరిగాయాన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారని, అప్పుడు కాలుష్యాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు కాలుష్యం పేరుతో డ్రామాలు చేయడం సిగ్గుచేటున్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో పార్టీ మండల పార్టీ అధ్యక్షునిగా ఉన్న వ్యక్తి, గత ఐదు సంవత్సరాల పాలన కొనసాగించిన స్థానిక ప్రజాప్రతినిధి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలియజేయడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఇకనైనా డ్రామాలు మానుకోకపోతే ప్రజల సహకారంతో తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ఆర్ కృష్ణయ్య కు ఆహ్వానించిన నాయకులు

*బీబీనగర్, మార్చి 27 ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహ విష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కు సోమవారం విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ కుమార్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీర ఐలయ్య, గుండెబోయిన అయోధ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీల్లో గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

*చండూరు,27మార్చి,ప్రభాతవార్త:*
ఆత్మరక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహద పడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు అన్నారు.ఈ నెల 23వ తేదీన చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్‌యార్డు నందు నిర్వహించిన యునైటెడ్ నల్లగొండ జిల్లా తైక్వాండోఛాంపియన్‌షిప్-2025పోటీలలో చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన వారిలో రేయాన్,మధుశ్రీ స్వర్ణ పతకాలు, అనన్య, శ్రాగ్వి, ఆదిత్మ, అరవింద్‌లు రజత ,రేవంత్, ఆయేషా, అంజూమ్, యశ్వంత్, వీరజ్‌లు కాంస్య పతకాలను సాధించారు.వీరిని గురువారం ,గాంధీజీ విద్యాసంస్థలలో చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మెడల్స్, సర్టిఫికెట్‌లను అందించి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ,రాష్ట్ర స్థాయిపోటీల్లో పాల్గొని తలిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మరక్షణకు తైక్వాండో నేరుకోవాలన్నారు.తమ



పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాలలో పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిద వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ సత్య నారాయణమూర్తి, పులిపాటి రాధిక,తైక్వాండో ట్రైనర్ నాగిళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ మేరకు మహిళలకు రూ.2500 ఇవ్వాలి

...బిజెపి డిమాండ్

**చండూరు,27మార్చి,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగాఆసరా పెన్షన్లు రూ.4వేలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలకు ప్రతినెల రూ.2500ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ 15నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు.గురువారం మున్సిపల్ పరిధిలోని 5,6,2వ వార్డులలో అర్హత కలిగిన పెన్షన్‌దారులు,మహిళలనుండి ధరఖాస్తులను స్వీకరించారు.బిజెపి ఆధ్వర్యంలో అర్హులందరితీ కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.మోసపూరిత



కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని,రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్య క్షులు సోమ నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి,214 బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు, మున్సిపల్ నాయకులు సోమ శంకర్, వేముల పవన్ కళ్యాణ్, తడకమళ్ల శ్రీధర్, చిట్టిప్రోలు వెంకటేశం,భూతరాజు స్వామి,ఇరిగి ఆంజనేయులు, గండుశ్రీకాంత్,పున్న అరుణోదయ, నరసింహ, రాము, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హర్షం వ్యక్తం చేసిన టిపిఎస్ఎఫ్ అధ్యక్షుడు జైహిందర్

*కొండమల్లేపల్లి,27మార్చి,ప్రభాతవార్త:*



2019లోనియామకమైన జూనియర్ పంచాయతీ కార్య దర్శులను నాలుగేళ్ల సర్వీస్ దాటిన అందరినీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయగా,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా అయినవారందరికీ ఎఫెక్టివ్ డేట్ ఇవ్వకుండా రెగ్యులరైజ్ చేయడం వల్ల భవిష్యత్తులో సర్వీస్‌కు సంబందించిన ఇబ్బందులు ఏర్పడతాయని తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినట్లు తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు జైహిందర్ తెలిపారు.తాజాగా ప్రభుత్వం ఎఫెక్టివ్ డేట్‌కు సంబందించి చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేయడంతో కార్యదర్శులంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తమ సమస్యను పరిష్కరించడంతో ఈ సందర్భంగా జైహిందర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపిడివో కార్యాలయంలో సమీక్ష సమావేశం



**చండూరు,27మార్చి,ప్రభాతవార్త:** చండూరు ఎంపిడివో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీదేవి పాల్గొని ఉపాదిహామీ పనుల వివరాల గూర్చి పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ప్రతి గ్రామంలో పనులు ప్రారంభించాలని,ప్రతి కూలీకి వందరోజులు పని కల్పించాలన్నారు.గ్రామంలో ఎక్కడెక్కడ పనులు ఉన్నాయో ముందస్తుగా గుర్తించి పనులు చేయించాలని కోరారు.ఈ సమావేశంలో డిపివో ,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# పల్లె రవికుమార్ పరామర్శించిన కురుపాటి గణేష్

*చండూరు,27మార్చి,ప్రభాతవార్త:*
తెలంగాణ కల్లు గీత కార్మిక కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ ఇటీవల కాలు ఫ్రాక్చర్ కావడంతో చికిత్స అనంతరం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.గురువారం మునుగోడు నియోజకవర్గం అంబేద్కర్ యువజనసంఘం చండూరు డివిజన్ అధ్యక్షులు కురుపాటి గణేష్ పల్లె రవికుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించినవారిలో గణేష్‌తోపాటు బైరుశేఖర్,అశోక్ భాను,తదితరులు ఉన్నారు.






# అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి


...కళ్లెం సురేందర్‌రెడ్డి



**చండూరు,27మార్చి,ప్రభాతవార్త:** చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉధ్యమకారులు కళ్లెం సురేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం చండూరులో ఆయన మాట్లాడుతూ చండూరు గ్రామీణ,పట్టణ ప్రాంతం మిళితమై ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు, హోటల్స్,బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయని, ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు దూర ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది రావడంలో ఆలస్యం జరుగుతుందని, అప్పటికే విలువైన ఆస్తులు కాలిబూడిద అవుతాయని అన్నారు.కోట్లలో ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.చండూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే చండూరుతోపాటు మునుగోడు, నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడెం, నాంపల్లి మండలాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సంఘటన స్థలాలకు త్వరితగతిన చేరుకుని ఆస్థినష్టం తగ్గించే ప్రయత్నం చేయవచ్చన్నారు.ఆ దిశగా ప్రభుత్వం వెంటనే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన సన్‌షైన్ విద్యార్థులు

*చండూరు,27మార్చి,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర స్థాయి యునైటెడ్ నల్లగొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో చండూరు మున్సిపాలిటీలోగల సన్‌షైన్ పాఠశాలకు చెందిన విద్యార్థి దాచేపల్లి వెంకట్‌సాయి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం గెలుపొందాడు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న అభినందిస్తూ, సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో సైతం అగ్రస్థానంలో రాణిస్తారనడానికి గతంలో జరిగిన తైక్వాండో పోటీలలో మూడుసార్లు బంగారుపతకం, రెండుసార్లు కాంస్యపతకం సాధించిన వెంకట్‌సాయి పట్టుదలే నిదర్శనమన్నారు.అదేవిదంగా తైక్వాండో ఆత్మరణలోభాగం మాత్రమేకాదని,మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తూ భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించడానికి దోహదపడుతుందన్నారు.ఈ పోటీలలలో తెలంగాణ రాష్ట్రంనుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నప్పటికీ క్రమశిక్షణ,చురుకుదనం,క్రీడా స్ఫూర్తిని ఉన్నత స్థాయిలో ప్రదర్శించిన సన్‌షైన్ విద్యార్థులను బహుమతులు వరించాయని అన్నారు.ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగిఉండటంద్వారా ఉన్నత లక్ష్యాలను చేరు కోవచ్చన్నారు. ఈ కర్యాక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, ప్రవీణ్, లతీఫ్ పాషా, ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారుణ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయి.

**. గోవిందరావుపేట, ప్రభాతవార్త.** క్రీడలో శరీర దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర యువజనకాంగ్రెస్ నాయకులు దన సరి సూర్య అన్నారు, ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా గురువారం పసర క్రికెట్ టీమ్ సభ్యులకు టీ షర్టులను అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకొని మండలానికి మంచి పేరు సాధించాలని సూర్య సూచించారు,

# గంగమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 27

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల (కొత్తగూడెం) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మైల సైదులు తల్లి మైల గంగమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మాజీ ఎంపీపీ పబ్బత్ రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (గడ్డం),జమాండ్ల రుద్రారెడ్డి,చిరుమర్తి నర్సింహా (డబ్బ), మైల యాదయ్య,కాసం నర్సింహా,చిరుమర్తి నర్సింహా, కోమటిరెడ్డి ధర్మారెడ్డి,మైల రామలింగయ్య,చౌడంపల్లి మాజీ ఉపసర్పంచ్ దామర ఉదయ్,చిరుమర్తి అశోక్, మేడి వెంకన్న, బొడిగె స్వామి,చిరుమర్తి నరసింహా, చిరుమర్తి యాదయ్య, కాసం యాదయ్య,కొండ శంకర్,బింగి శ్రీను, మేడబోయిన లింగయ్య, చిరుమర్తి ఉపేందర్,మైల నరసింహ,చిరుమర్తి రమేష్, చాడ రాజు రెడ్డి,సోనబోయిన లక్ష్మణ్,సోమనబోయిన మధు, విశ్వనాథుల గణేష్, మైల బిక్షం,గెల్లె శ్రీను,సోమనబోయిన మచ్చగిరి,గెల్లె నరేష్, సోమన బోయిన నవీన్, పుట్టపంగి విజయ్, చిరుమర్తి ఠాగూర్, చెరుకుపల్లి కిరణ్,మానుపాటి నరసింహ,కొండా అనిల్,గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పూడిక తీసి, కాలువ మత్తడిల మరమ్మత్తులు చేయాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 27



రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్లనే గ్రామంలో బోర్లు పోయక నీళ్ళు లేక పొలాలు ఎండిపోతున్నాయని,రెండు నెలల ముందు చెరువు నీరు ఊరి మత్తడి వరకు నింపి ఉంటే కొంచెం అయినా బోర్లు పోసేవి,ముందు ముందు రైతులు ఇలాంటి కష్ట కాలం నుండి బయట పడాలి అంటే చెరువు పూడిక తీయడంతో పాటు చెరువు కాలువ మరియు మత్తడికి మరమ్మత్తులు చేపించాలని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన రైతులు స్థానిక నాయకులు అన్నారు.మండలంలోని ఏపీ లింగోటంకు సంబంధించిన చాలా మంది రైతుల పంట పొలాలు ఎండిపోయాయి.బోరు బావులలో నీరు లేక,భూ గర్భ జలాలు తగ్గిపోవడం వల్ల ఎండిపోయాయి.ఊరి చెరువు నిండా నీరు వున్నాగాని రైతులకు ఉపయోగం లేకపోయింది.సరైన అవగాహనా లేకపోవడంవల్ల ఇలాంటి కష్ట సమయంలో చెరువు నీరు ఉపగించుకోలేక పోయామని అన్నారు.ఈ విషయం గురించి మండల అధికారితో స్థానిక నాయకులు గడ్డం పశుపతి,చెరుకు పెద్దులు,తండ సైదులు,మత్తడిని మరియు చెరువు కాలువను పరిశీలించి మరమ్మత్తు పనులు తక్షణమే ప్రారంభించేలా అధికారులను కోరడం జరిగింది.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 27



మండలంలోని బాకీగూడెం గ్రామంలో వంగాల పాపమ్మ ఇటీవలి స్వర్గస్తులయినారు.గురువారం ఆమె దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వంగాల సైదులు,నరేష్,జాలయ్య,రాంబాబు,అనిల్,అజయ్,దాసరి విజయ్ సాగర్, ప్రవీణ్ కుమార్,అశోక్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట డిపో మేనేజర్‌గా మురళీ కృష్ణ



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ గా సి.ఎచ్ మురళీ కృష్ణ గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టీసీ డిపో కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపో కు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. నూతన డిపో మేనేజర్ మురళీ కృష్ణ కు డిపో సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్ , శ్రీనివాస్ లు స్వాగతం పలికారు.

# అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేరు - మాజీ సర్పంచ్ బాలకృష్ణ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 27



అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ప్రశ్నించే గొంతుకలను అణచి వేయడం ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనమని పలువురు నాయకులు నినాదాలు చేశారు.పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ప్రజా ప్రతినిధులను గురువారం నార్కట్‌పల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ మరియు ఎల్లారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ శంకర్ ఏనుగుల దొరి మాజీ సర్పంచ్ సతీష్ సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, "అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపాలని ప్రభుత్వాలు అనుకుంటున్నాయి.కానీ,ఇది ప్రజా స్వామ్యాన్ని ధిక్కరించిన చర్య.తమ పోరాటం ఇంకా తీవ్రతరంగా కొనసాగుతుంది"అని స్పష్టం చేశారు.తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లును ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మాసాయిపేటలో రోడ్డు ప్రమాదం

–వ్యక్తి దుర్మరణం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్టలోని మాసాయిపేటలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగి యువకుడు మృతిచెందిన ఘటన వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే .. గౌరాయపల్లికి చెందిన కైరంకొండ హరీష్(26) అనే వ్యక్తి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా ఒక ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటనలో హరీష్ అక్కడిక్కడే చెందారు. కాగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# కొట్టేసినా.. పుట్టుకొస్తా



వ్యవసాయ పొలం సమీపంలో విశాలంగా పెరిగిన చెట్టు కొమ్మలు విస్తరించి పంటపై సూర్యరశ్మి తగలకుండా అడ్డుగా ఉండి మొక్కల ఎదుగులకు ఆటంకంగా మారింది. దీంతో రైతు చెట్టు కొమ్మలను కొట్టివేశారు. కొన్నిరోజులు మోడుగా ఉన్న చెట్టు మళ్లీ చిగురించడం ప్రారంభించింది. పొలం పక్కన కొమ్మలు తొలగించిన పెద్ద కాండానికి వివిధ రంగుల ఆకులతో చిగురు తొడిగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారిన పోయేవారిని ఈచెట్టు ఆకట్టుకుంటోంది. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో రహదారి పక్కన ఓ వ్యవసాయ క్షేత్రంలో కనిపించిన దృశ్యాన్ని ప్రభాతవార్త క్లిక్ మనిపించింది.

# మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

## పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, మార్చి 27, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలకు కావలిసిన మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే వీరేశం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు, ఆరెగూడెం గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని వివిధ వార్డుల్లో చేపడుతున్న సీసీ రోడ్లతో ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు గోలి మల్లేష్, తాటికొండ లింగస్వామి, సింగిల్విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ్మ నరసింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మేడి కృష్ణయ్య, నాగంపల్లి కిషోర్ కుమార్, నాయకులు అందె రాములు, నారగోని దుర్గయ్య, సాగర్ల నాగరాజు, ఆవుల అంజయ్య, కొంపెల్లి వెంకట్ రెడ్డి, అంతటి నర్సింహా, పిశాటి భీష్మారెడ్డి, ఏదుళ్ల అజిత్ రెడ్డి, కాటం సత్తయ్య, చిర్రగోని శ్రీశైలం, ఏనుగు సుధాకర్ రెడ్డి, అంతటి రాజు, జెల్లా నర్సింహ్మా, దశరథ, దేశబోయిన మల్లేష్, నాతి స్వామి, పబ్బు గిరిప్రసాద్, నాతి భిక్షమయ్య, మెట్టు వెంకన్న, అందె చందు, అందె నరేష్, సల్ల రాజు, నాతి స్వామి, అంశల శ్రవణ్, గోలి నరేష్, అంతటి రాజు, గోలి మహేష్, గోలి పుల్లయ్య, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త మార్చి 27*

గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ముందుగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల తెలివి తేటలను పరీక్షించారు. గణితం, సైన్స్, సోషల్ ,హిందీ ,ఇంగ్లీష్ సబ్జెక్టులపై వివిధ రకాల ప్రశ్నలను అడిగారు .సరైన సమాధానాలు చెప్పిన పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆయా తరగతి గదులలో విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసు కోవాలని, ఎట్టి పరిస్థితులలో జంక్ ఫుడ్ తినవద్దని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ తక్కిన పరీక్షలను బాగా రాయాలని చెబుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల



విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆలక్ష్య సాధనకు కృషి చేయాలని బోధించారు.

## నల్లగొండ వార్త

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**తిప్పర్తి మార్చి 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పర్తి మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామంలలో స్థానిక సమస్యలపై గత పది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సర్వే సందర్భంగా వచ్చిన సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మండల కేంద్రానికి లింక్ రోడ్లను ఏర్పాటు చేయాలని. మండలంలోని రోడ్ల వెడల్పు సందర్భంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మరియు ఉపాధి హామీ పనులలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి 600 రూపాయల కూలి అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాలని అన్నారు మండలంలో ఉన్నటువంటి రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని వెంటనే వాటిని మరమ్మతు చేయాలని గ్రామాల్లో కొన్నిచోట్ల మురికి కాలువ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అవసరం ఉన్న చోట మురికి కాలువలను ఏర్పాటు చేసి సిసి రోడ్లను వేయాలని డిమాండ్ చేశారు రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని కాలువల ద్వారా సాగు భూమికి నీరు అందించాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి మండల కార్యదర్శి మన్నె బిక్షం నాయకులు భీమగాని గణేష్ గండమళ్ళ రాములు చనగోని వెంకన్న అకిటి లింగయ్య పోకల శేఖర్ మాలి భార్గవి శరత్ గండమళ్ళ యాదగిరి సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మైల సైదులు కోట్ల గోవర్ధన్ రెడ్డి నలపరాజు యాదయ్య యాదగిరిరెడ్డి సింహాద్రి రొట్టెల జానయ్య గంటేకంపు చంద్రకళ ఝాన్సీ విజయలక్ష్మి బ్రహ్మచారి శంకరాచారి శ్రీను శంకర్ మల్లమ్మ జానమ్మ సైదులు అంజమ్మ యాదమ్మ సుజాత పద్మ సరిత అండాలు ప్రియాంక సునిత మంగమ్మ అనుష అరుణ సైదులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## తిప్పర్తిలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*తిప్పర్తి మార్చి 27 ప్రభాత వార్త:*



రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ గురువారం ఆకస్మిక తనికి చేశారు . రికార్డులను పరిశీలించారు కొనుగోలు కేంద్రంలో సమస్యలను రైతులని అడిగి తెలుసుకున్నారు రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించక పోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని అన్నారు ఆయన వెంట డియం హరీష్, డి సి ఒ పాత్య నాయక్. తాహిసల్దార్ పరుశరాములు. ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు



## గ్యాస్ సిలిండర్లపై ఎక్కువ వసూలు చేస్తే జైలే

...మాచన రఘునందన్



**చింతపల్లి,27మార్చి,ప్రభాతవార్త:** రంజాన్,ఉగాది పండుగలను దృష్టిలో పెట్టుకుని గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం చేయకూడదని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గురువారం చింతపల్లిలోని గ్యాస్ ఏజెన్సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ వినియోగదారులు తమ చరవాణిద్వారా గ్యాస్ను బుక్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు.గ్యాస్ డీలరు సేవాభావం కలిగి ఉండాలన్నారు. సిలిండర్లను అడ్డగోలుగా ఎవరికి పడితే వారికి అమ్మితే డెలివరీ బాయ్స్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని,అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా వెనుకాడే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.గ్యాస్ బండలు ఎవరు బుక్ చేశారు,ఎవరివి ఎవరెవరికి చేరుతున్నాయి, వినియోగ దారులకు రసీదులు ఇస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. రసీదులు లేకపోతే అక్రమాలు జరిగే అవకాశం లేక పోలేదని రఘునందన్ అను మానం వ్యక్తం చేశారు.గ్యాస్ డెలివరీ బాయ్లు ఎక్కువ వసూలు చేయడంపై చిట్యాలలో జరిగిన ఉదంతం గ్యాస్ డెలివరీలో జరుగుతున్న ఇష్టారాజ్యాన్ని బహిర్గతం చేసిందని, టువంటి సంఘటనలు పునరావృతం కాకుండా డీలర్లు అప్రమత్తంగా ఉండాలన్నారని రఘునందన్ సూచించారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

: మాజీ సీఎల్పీ నేత జానా..



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:** రైతులు హాలియా వ్యవసాయ మార్కెట్ లో నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర 7550 పొందాలని మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి సూచించారు. గురువారం హాలియా వ్యవసాయ మార్కెట్ ను వారు ఆకస్మికంగా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి చైర్మన్, అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి కృషి చేసిన చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జానాను చైర్మన్ శాలువాలతో సన్మానించారు. మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటివరకు 283 మంది రైతుల నుంచి 3,550 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేశామని రైతులు మార్కెట్ ను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్, కోట నాగిరెడ్డి, మార్కెట్ సూపర్ వైజర్ ఖలీల్, సిబ్బంది సత్యనారాయణ, రామంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సోదర భావంతో జరుపుకోవాలి

నిదర్శనం పవిత్ర రంజాన్ వేడుకలు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటీ సతీష్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి, 27, మార్చి ప్రభాకర్:** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్ష సందర్భంగా అంగడిపేట ఎక్స్ రోడ్ మసీదులో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వ హించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లి విరిరించాలని ఆకాంకించారు, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా ఆనందించదగ్గ విషయం అని అన్నారు, రంజాన్ పండగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు అందించాలని రంజాన్ మాసం ఉపవాసంతో మంచితనం సంస్కారం అలబడుతుందని ఆయన అన్నారు, అదేవిధంగా కులమత జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకొని నియమ నిబంధనలు పాటించి ఉపాస కఠోర దీక్షతో ప్రార్థనలు ముస్లిం సోదరులు చేస్తారు, ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదర భావానికి రంజాన్ పండగ ప్రతీక అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, వంగాల వెంకట్ రెడ్డి, షేక్ వలి, షేక్ ఇబ్రహీం,షేక్ రహీం, షేక్ అక్బర్, అమరేందర్ రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు,



# సాంప్రదాయాల విశిష్టత ఉగాది

## ఉగాది యుగానికి ఆది
## 30 న ఉగాది పండుగ

*నేరేడుచర్ల టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

సంస్కృతి సాంప్రదాయాలకు చక్కటి తార్కాణం ఉగాది పండుగ. ఉగాది పండుగ రాగానే పరవశించని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. ఉగాది యుగానికి ఆది. అనాదిగా మనది వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా జీవనం కొనసాగిస్తున్న దేశం. కొత్త సంవత్సరం వచ్చేనాటికి వంటచేలాన్ని పంటలు పండి ఖాళీ చేయబడి ఉంటాయి. ఉగాది పర్వదినాన రైతు కుటుంబ సభ్యులంతా తలారా స్నానం చేసి కొత్త బట్టలు ధరించి తెల్లవారకముందే సతీ సమేతంగా రైతులు తమ తమ పొలాలకు చేరుకొని తిండి పెట్టే భుమాతకు పూజలు నిర్వహించి నాగలికి ఎడ్లను కట్టి ఏరువాక సాగుతారు. నాగలితో నేలను దున్ని నూతన సంవత్సరాదిన కొత్త వ్యవసాయానికి శ్రీకారం చుడతారు. వసంత రుతువుల ఆగమనంతో ప్రకృతి ఆహ్లాద కరంగా మారి తొలకరి జల్లులు కురవడానికి నింగిన మేఘాలు ఆతృత పడుతుంటాయి ఇదే సందర్భంలో కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు తెలుగింటి ఆడపడుచులు తెలుగుదనం ఉట్టిపడేలా అందాలు చిందేలా అలంకరించుకొని పల్లె గుండెల్లో చేమ్మచక్కలాడుతారు. ఉగాది ప్రత్యేకతలను ప్రత్యేకత ప్రతి వీధి వీధినా వాడవాడనా గ్రామాల్లో గల రచ్చబండల వద్ద ఆలయాలలో పంచాంగ శ్రవణం బ్రాహ్మణులచే జరిపిస్తారు. పంచాంగ శ్రవణం గావించే పురోహితులు రానున్న సంవత్సర కాలంలో వర్షపాతం ఎన్ని కుంబాలు కురుస్తుందో ఆ కుంబం ఎవరి చేతిలో ఉంది ఎవరి చేతిలో ఉంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుందో ప్రజలకు ఏ విధంగా లాభదాయకరంగా ఉంటుందో చెబుతారు. మానవ సమాజం లాభనష్టాలు కూడా అక్కడే చెబుతారు. అంతేకాకుండా అక్కడికి వచ్చిన వారి లాభనష్టాలను జన్మ నక్షత్రాలను చూసి రానున్న సంవత్సర కాలంలో వారికి రాశి ఫలాలు. ఫలితాలు వివరిస్తారు. అలా చెప్పినందుకు ప్రజలు వారి వారి స్తోమతలను బట్టి సంభావనలు సమర్పించుకుంటారు. అలాగే ఇదే కాలంలో గ్రామదేవతల ఉత్సవాలు కూడా ప్రజలు అత్యంత ఉత్సాహంతో జరుపుకుంటారు. అందుకే దీన్ని కొత్త అమావాస్య అంటారు. ఉగాది పచ్చళ్ళు........ ఉగాది పేరు చెప్పగానే ఉగాది పచ్చడి గుర్తుకు రావడం సహజం ఊరువాడ నోరూరించే తీపి. చేదు. పులుపుల మిశ్రమమే ఉగాది పచ్చడి. అలాగే మానవ జీవితం తీపి. చేదు. పులుపుల మిశ్రమం వంటిదని ఆశానుభూతులతోటే ఉగాది పచ్చడి ఆనందంతో



తింటారని అందుకే ప్రతి ఉగాది పండుగ నాడు తెలుగు నేల ప్రతి ఇంట ఉగాది పచ్చడిలా రుచుల పంట చవిచూస్తారు. ఇందులో కొత్త బెల్లము. వేప పువ్వు. మామిడికాయలు. అరటి పళ్ళు. శనగపప్పు కొబ్బరి ముక్కల మిశ్రమంతో తయారుచేసిన ఉగాది పచ్చడిని బంధుమిత్రులకు పెట్టి వారితో జీవిత కష్టసుఖాలు పంచుకోవాలని మానవ జీవితంలో కష్టాలు సుఖాలు సర్వసాధారణం అన్న వేదాంత ధోరణిని గుర్తు చేస్తారు. ఉగాది కవి సమ్మేళనాలు,...... ఉగాది పండగ అనగానే కవుల కళాలకు కవి సమ్మేళనాలకు చక్కని వేదిక ఏర్పడుతుంది. ఉగాది పండుగ పద్య కవులు, వచన కవులు, ఒకరిపై ఒకరు పోటీపడి తమ తమ సాహితీ పాండిత క్షేత్రంలో సామాజిక సమస్యలపై ప్రకృతి సౌందర్యం పై తమ కవిత్వాన్ని వాడి వేడిగా సాగించి పల్లెల్లోని పట్టణాల్లోని కవిత ఘోషలు కవి సమ్మేళనాలు నిర్వహించి తేనెలూరే తెలుగుదనాన్ని తమ తమ కవితల ద్వారా పాటల ద్వారా వినిపించి పండిత పామర జన వాళిని ఉర్రూతలూగింప చేస్తారు

# కాంగ్రెస్ నాయకుల సంతాపం

*నడిగూడెం, మార్చ్ 27, ప్రభాతవార్త:*



నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దేవరంగుల ఎల్లయ్య మృతి అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మృతి పట్ల సంతాపం ప్రకటించారు. నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసేవాడన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు, వారి వెంట నడిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం మల్లేష్ యాదవ్, వల్లెపు శ్రీనివాస్, గుంజా తిరుమలేష్, గ్రామస్తులు పల్లపు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ



*చిలుకూరు మార్చి 27 ప్రభాతవార్త*

నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు గురువారం మండల కేంద్రంలోని డిఎన్ భవన్లో జరిగిన సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి మొదట నారాయణపురం గ్రామం తో పాటు అన్ని సిపిఐ గ్రామ శాఖ సమావేశాలు మండల మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు సిపిఐ పార్టీ తరపున నెల్లికంటి సత్యంఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సాయి చిలువేరు ఆంజనేయులు నాయకులు ఇల్లుట్ల కనకయ్య రెమిడాల రాజు దొడ్డ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఉత్తమకుమార్

*హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఒక్కరికి 6 కేజీ ల సన్నబియ్యం పంపిణి చేసేందుకు మార్చి 30 ఉగాది రోజు హుజూర్ నగర్ పట్టణం కు విచ్చేస్తున్న సందర్భంగా గురు వారం ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజల కి ఎలాంటి అసౌకర్యం కలగ కుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియం త్రించాలని అలాగే పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు రేపటి లో గా పూర్తి చేయాలని తెలిపారు. తదుపరి మంత్రి క్యాంప్ ఆఫీస్ లో అధికారుల తో సీఎం సభ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వివిధ శాఖ ల అధికారులకు పలు సూచనలు చేసారు.



సన్నబియ్యం పంపిణి కొరకు లబ్ధిదారుల ఎంపిక చేసి సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్ ఈ డి స్క్రీన్లు ప్రజలు తిలకించే ప్రాంతాల లో పెట్టాలన్నారు ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగు నీరు అందు బాటు లో ఉంచేలా చర్యలు తీసుకో వాలని అన్నారు పోలీసు బందో బస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భం గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వం కేజీకి 40 రూపాయల చొప్పున దొడ్డు బియ్యం కొని పంపిణి చేయటం వల్ల 8 వేల కోట్లు ఖర్చుపెట్టిన వాటిని ప్రజలు తినకుండా దుర్వినియోగం అయ్యా యని అందుకే ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడి సన్న బియ్యం పంపిణి చేస్తే తింటారని



అలోచించి ప్రజా ప్రభుత్వంలో ఈ నిర్ణయం తీసు కున్నామని తెలిపారు సన్న బి య్యం పంపిణి వల్ల తెలంగాణ రాష్ట్రములో 84 శాతం మందికి లబ్ది చేకూరు తుందని రేషన్ వినియోగదారు లందరూ సన్న బియ్యం తింటారని మంత్రి తెలిపారు. మార్చి 30న హుజూర్ నగర్ లో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి పర్యటన కు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమం లో ఎస్పి నరసిం హ, అదనపు కలెక్టర్ పి రాంబా బు, ఆర్డీఓ లు శ్రీనివాసులు, కే.సూర్యనారాయణ, వేణు మాధవరావు, డి ఎస్ ఓ రాజే శ్వర్, డి ఎం ప్రసాద్, తహసీల్దా ర్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే.శ్రీనివాసరెడ్డి, విద్యు త్ డి ఈ వెంకట కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# పద్మావతి రెడ్డికు మంత్రి పదవి ఇవ్వాలి.

*అనంతగిరి మార్చి 27 ప్రభాత వార్త:*



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కు మంత్రి పదవి ఇవ్వాలని అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధిక మెజార్టీతో గెలుపొందిన మొట్టమొదటి మహిళాగా గుర్తింపు ఉందని తెలిపారు. కోదాడ నియోజకవర్గానికి ఎనలేని సేవలు చేస్తూ, మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అసెంబ్లీలో పేదల గొంతుకగా గళం విప్పుతూ, ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ముఖ్య ఉద్దేశంగా పెట్టుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికు మంత్రి పదవి ఇవ్వాలని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

*మునగాల మార్చి 27 ప్రభాతవార్త*



మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఆర్ఎంపి వైద్యులు చంద్రమోళి అన్నారు. బుధవారం రాత్రి రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు సోదర భావం మెలగాలన్నారు. కుల మతాల తారతమ్య భేదం లేకుండా పండుగలు దోహదపడతాయన్నారు. ప్రతి పండుగను సమిష్టిగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లపాటి . శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరావు, కొప్పుల. జైపాల్ రెడ్డి, రమేష్ ,గణేష్, రామకృష్ణ, మధు, ముబీన్, వహీద్ జానీ సైదా నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

# పల్లె ప్రకృతి వనాలకు శ్రద్ధగా నీరు పోయాలి

*మేళ్లచెరువు మార్చి 27 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండాలో గురువారం పల్లె ప్రకృతి వనములను, నర్సరీలను, హరితహారం మొక్కలను, మంచినీటి పథకాలను ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న ందున నర్సరీలకు, పల్లె ప్రకృతి వనములకు, హరితహారం మొక క్కలకు శ్రద్ధగా నీరు పోయాలని, శ్రద్ధగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి షేక్ మోసిన్‌తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు మార్చి 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, దత్తాత్రేయ స్వామివారికి సహస్రనామ అర్చనలు, అభిషేకములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివ వి ష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*మునగాల, మార్చి 27, ప్రభాతవార్త.*



కోదండరాంపురం గ్రామములో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే జైపాల్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్ల, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేస్తూ, మండలాన్ని నియోజకవర్గంలోనే అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు, ఈకార్యక్రమంలో పార్టీమండల ఉపాధ్యాక్షులు సామేలు, సీనియర్ నాయకులు, జానకి రెడ్డి, సుంకి లక్ష్మ రెడ్డి, బొబ్బిలి వెంకటరెడ్డి, సుంకి కృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి, రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ప్రైవేట్ వ్యవసాయ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ మార్చి 27 ప్రభాతవార్త



యువజన కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ( ఐ సి ఏ ఆర్ ) అనుమతి లేకుండా ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తో ఎలాంటి అనుమతి పంపకుండా స్తున్న ప్రైవేటు వ్యవసాయ కళాశాల లు, యూనివర్సిటీలపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపవత్ హరిప్రసాద్ కోరారు. గురువారం ఈ మేరకు ఢిల్లీలోని అగ్రికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి అగర్వాల్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఐసిఏఆర్ అనుమతి పొంది ప్రభుత్వ నిబంధన పాటించాలని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ చేసిన సూచనలు పాటించకుండా రాష్ట్రంలో ఆయా కళాశాలలు, యూనివర్సిటీలు ఇష్టా రాజ్యాంగ వ్యవహరి స్తున్నాయన్నారు. వ్యవసాయ విద్య కున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని ఆయా కళాశాలలో మోలిక వసతులు, క్షేత్రస్థాయి వసతులులేకున్నప్పటికీ ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం పేరున్న కొన్ని యూనివర్సిటీలకు ఐ సి ఏ ఆర్ గుర్తింపు లేదన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి కళాశాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

# బంజారా భాష (గొర్ బోలి)ను గుర్తించినందుకు కృతజ్ఞతలు

మిర్యాలగూడ మార్చి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో 33లక్షలు మంది బంజారాలు మాట్లాడే గోర్ బొలీ (బంజారా)ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని పేర్కొంటూ తెలంగాణా శాసన సభ గురువారం ఆమోదించి పార్లమెంటుకు పంపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు. మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో బంజారా భాషను గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని శాసన సభ తీర్మానం చేయడం ఒక చరిత్ర అని చెప్పారు. శాసన సభలో తీర్మానం చేయడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, బంజారా ఎంఎల్ఏలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించి దేశ వ్యాప్తంగా 4కోట్ల మంది మాట్లాడే గోర్భోలి భాషను జాతీయ భాషగా గుర్తించి వెంటనే 8వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని కోరారు.

# ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో మారం నాగభూషణం జ్ఞాపకార్థం పేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ కిట్లను మారం రాంబాయమ్మ, బీసీ జేఏసీ చైర్మన్ మారం శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రతి ఒక్కరితో కలిసిపోతూ సమాజ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజు, సీనియర్ జర్నలిస్టు హమీద్, ఎంసీ పేఐ యూ రాష్ట్ర నాయకులు మట్టయ్య, హఫీజ్ తదితరులు ఉన్నారు

# వడదెబ్బ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

తిరుమలగిరి మార్చి 27 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని చింతలకుంట తండా గ్రామంలో వడదెబ్బ తీవ్రత పైన ప్రజలకు తగు జాగ్రత్తల పైన సాంస్కృతిక కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఏమి పనులు ఉన్నా ఉదయం 11 గంటల వరకు చూసుకొని సాయంత్రం ఐదు గంటల తర్వాత చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధూపాటి శ్రీలత, సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరెట్ పట్టా అందుకున్న గిరిజన బిడ్డ

మాడుగులపల్లి, మార్చి 27ప్రభాతవార్త



డాక్టరెట్ తో పాటు జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన గిరిజన బిడ్డ వాంకుడోతూ నాగేందర్ నాయక్, మండలంలోని సీత్యా తండా గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ మొదటి నుండి కష్ట పడి చదివి కన్న తల్లిదండ్రులకు, భార్య పిల్లలకు గౌరవం తెచ్చేలా, ఉస్మానియా యూనివర్సిటీ లో, ఇన్వెస్టిగేషన్ ఆన్ స్ట్రక్చరల్ ఎలక్ట్రికల్ అండ్ మగ్నటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ గడలొనియం, యాట్రీయం, సబ్స్యాట్ ఆఫ్ ఈ ఆర్, ఎఫ్ ఈ, 03 ఆర్థో పెరైట్స్ “ అనే అంశం పై, డాక్టర్ ఎమ్. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ లో, థీసిస్ ను సమర్పించారు. డాక్టరెట్ పట్టా ను అందుకున్నారు. ఈ మధ్య వెలువడిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో ఫిజిక్స్ లో, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని పొందినట్లు, కన్న తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

**పట్టణ సీపీఎం కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి**

మిర్యాలగూడ, మార్చి 27, ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేసి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని సీపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు. పేదలందర్నీ ఆదుకుంటామని సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి 15 నెలలు గడిచినప్పటికీ ఇప్పటివరకు పథకాల అమలు చేయలేదన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. సిపిఎం పోరుబాటలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. వాటి పరిష్కారం కోసం ఈనెల 28న నలగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు పేద వర్గాల ప్రజల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండు, ఆయూబ్, లక్షీ ్మనారాయణ, వాడపల్లి రమేష్, భాషా తదితరులు ఉన్నారు.

# పల్లె నుంచి దేశస్థాయిలో గుర్తింపు సాధించాలి

**ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ అన్నపూర్ణేష్**

మిర్యాలగూడ, మార్చి 27 ప్రభాతవార్త

విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష ్యం చేరుకొని దేశస్థాయిలో పుట్టిన ఊరికి, కుటుంబ సభ్యులకు గుర్తింపు తీసుకురావాలని మిర్యాలగూడ ఐడిబీఐ బ్యాంకు మేనేజర్ అన్నపూర్ణేష్ అన్నారు. ఐడిబిఐ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా గురువారంనల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధి శెట్టిపాలెం జడ్పీహెచ్ఎస్ కు ఐడిబీఐ బ్యాంకు నుంచి రూ. 1.50 లక్షల విలువైన 35 డెస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రమేష్ తో కలిసి మాట్లాడారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గుర్తిస్తూ విద్యార్థి దశ నుంచే లక్ష ్యం వైపు బాటలు వేసుకోవాలని కోరారు. నేటితరం ఎంతో గొప్ప విజయాలు సాధిస్తున్నప్పటికీ అదే స్థాయిలో అర్ధాంతరంగా జీవితాలను కోల్పోతుందని... విద్యార్థులను మార్గంలో పెట్టే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ. ఉపాధ్యాయులు దైద సత్యం, యం. వెంకట్ రెడ్డి, యం. తిరుపతి,శ్రీ డి.రాజశేఖర్, డి.హేమ, రషీదా బేగం, సుమన్,ఆర్. అఖిల ఉన్నారు.




## మిర్యాలగూడ వార్త

# డాక్టర్ శంకర్ సేవలు అభినందనీయం

**జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి గీతావాణి**


త్రిపురారం. ప్రభాతవార్త:



త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్యాధికారిగా అత్యుత్తమ సేవలందించిన డాక్టర్ రమావ త్ శంకర్ సేవలు అభినందనీయమని జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గీతా వాణి అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వ పరంగా ఇన్ సర్వీస్ కే టగిరిలో ఉన్నత విద్యా భ్యాసానికి వెళ్తున్న డాక్టర్ శంకర్ కు ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల వైద్యాధికారిగా మూడేళ్లకు పైగా ఇక్కడ సేవలందించిన డాక్టర్ శంకర్ ఇక్కడి ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు ఎంతో చక్కగా పనిచేశారన్నారు. అనంతరం దేవరకొండ ఉపవైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కేస రవి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మోలిక వసతులతో పాటు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు నిబద్ధతతో అందించడంతో పాటు ఓపి రోగుల సంఖ్య పెంచడం, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరు ఉప ఆరోగ్య కేంద్రాలను పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించి వైద్య సేవలు పట్ల వారికి అవగాహన కల్పించారన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ శంకర్ మాట్లాడుతూ తమ విధి నిర్వహణలో అందరూ సహకరించడం సంతోషకరమని అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం ఆయనను పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైద్యాధికారులు డాక్టర్ గుగులోతు సంజయ్, తిరునగరి ప్రియాంక, శిరీష, మోహిద్, సిహెచ్ఓ, మాతంగి వెంకయ్య, ధారావత్ గోవింద్, సోమ్లా నాయక్, సూపర్వైజర్ కమలమ్మ, పుట్టా గోపాల్ రెడ్డి, లెల్లెందుల నలినీకాంత్, వైద్యారోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# టోల్ ప్లాజా నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

.మాడుగులపల్లి, మార్చి 27ప్రభాత వార్త.



నార్కెట్పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారి మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద ( నామ్ సంస్థ ) వారు నూతనంగా నిర్మించిన టోల్ ప్లాజా భవన ప్రారంభోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి హాజరవ్వడం జరిగింది. అనంతరం ఆయన క్యాబ్ హైవే సి ఓ, డా భగవాన్ రాజుతో కలసి రిబ్బన్ కటింగ్ చేసి ను ప్రారంభించారు . ఈ సందర్భంగా రహదారి సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని , ప్రమాదాలు జరిగే జోన్లను గుర్తించి ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం, జరుగుతుందని, అదేవిధంగా రహదారి పై ఎక్కడైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే పర్యవేక్షి ంచుకొని వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకుంటున్నారని తెలియజేసారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వర రావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, టి ఎల్ శ్రీనివాసరావు, రీజనల్ హెడ్ కృష్ణారావు, ప్రాజెక్ట్ హెడ్ శ్రీకాంత్ బాబు, డిప్యూటి ప్రాజెక్ట్ హెడ్ ప్రసాద్, సీనియర్ మేనేజర్ ముకేష్, ప్లాజా మేనేజర్ వెంకటేశ్వర్లు , మేనేజర్స్ రాము ,షాదుల్లా ,మల్లేష్, నరే ష్, నామ్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

గరిడేపల్లి, మార్చి 27, ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంగన్ వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. మండలంలోని గరిడేపల్లి, కీత వారి గూడెం సెక్టార్ ల పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లపై, ఆయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పర్యవేక్షణ చేస్తూ కనీస వేతనం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి అంగన్వాడీ టీచర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. గ్రామాలలో నిర్వహించే అన్ని సర్వేలను



అంగన్వాడి నిర్వహకులను వినియోగించుకుంటూ వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన యాప్ పోషణ్ ట్రాకర్ పనిచేయక నిర్వాహకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని దానిని వెంటనే తొలగించి రాష్ట్రానికి సంబంధించిన ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ద్వారా సమాచారాన్ని తీసుకుంటే సరిపోతుందని వారు తెలిపారు. ప్రభుత్వంలోని ఏ శాఖలకు లేనివిధంగా అంగన్వాడీ నిర్వాహకులకు రెండు యాప్ లు ఇవ్వడం సరైంది కాదని అన్నారు. వీరిలో చాలామంది 30 నుంచి 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని ఆరు రోజులలో ఏడవ తరగతి చదివిన వారిని కూడా అంగన్వాడీ నిర్వాహకులుగా తీసుకున్నారని ఇప్పుడు వారు ఈ యాప్ లలో పనిచేయటం రాక అర్థంకాక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక యాప్ ద్వారానే సమాచారాన్ని మొత్తం తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి నిర్వహకులకు నెలకు 18000 ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ నేటికీ అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, ప్రధాని సైదులు, ఏఐటియుసి నాయకులు అంబటి వెంకటరెడ్డి, మాతంగి వెంకన్న, ద్రైద ప్రసాద్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు

# ఇంటి పన్ను చెల్లించలేదని మున్సిపల్ సిబ్బంది ధర్నా

నేరేడుచర్ల మార్చి 27 ప్రభాతవార్త. ఇంటి పన్ను చెల్లించడం లేదని నేరేడుచర్ల మున్సిపాలిటీలో భానోత్ భీమా ఇంటిముందు గురువారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది ధర్నా చేసిన సంఘటన మొట్టమొదటిసారిగా జరిగింది, ఈ ధర్నా ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి వివరాలను ఈవిధంగా వెల్లడించారు. స్థానిక మూడవ వార్డులో నివసిస్తున్నభానోత్ భీమా 20152016 సంవత్సరం నుండి ఇంటి పన్ను చెల్లించకుండా బకాయి పడ్డారని మున్సిపల్ సిబ్బంది ప్రతినిత్యం ఇంటి పన్ను వసూళ్ల కోసం వెళుతుండగా నేడు రేపు అని వాయిదా వేస్తూ చెల్లించడం లేదని, రహదారి సౌకర్యం లేదని,



డ్రైనేజీ సౌకర్యం లేదని ఏదో ఒక సాకుతో పన్ను చెల్లించకుండా జాప్యం చేస్తున్నాడని ఇటీవలనే వత్తిడి చేయగా 3 వేల రూపాయల పన్ను చెల్లించాడని ఇంకా 27,542 రూపాయల ఇంటి పన్ను బకాయి ఉండగా ప్రభుత్వం కల్పిస్తున్న 90 శాతం వడ్డీ రాయితీని ఉపయోగించుకుని చెల్లించాలని సూచించినప్పటికీ చెల్లించడంలేదని, గతంలో కూడా రెండుసార్లు వడ్డీ రాయితీ అవకాశం వచ్చినప్పటికీ చెల్లించలేదని దీంతో రెడ్ నోటీస్ జారీ చేశామని అయినా స్పందించకపోవడంతో నేడు నీటి సరఫరా బందు చేసి, డ్రైనేజీ మూసివేసి సిబ్బందితో ధర్నా చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 1 14 లక్షలు ఇంటి పన్ను వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు సుమారు 80 లక్షల ఇంటి పన్ను వసూలు అయినట్లు పేర్కొన్నారు, సుమారు మొండిబకాయలు 20 లక్షల రూపాయలు వసూలు కావలసి ఉందని వెల్లడించారు ఈ ధర్నాలో మున్సిపల్ మేనేజర్ యాకూబ్అలీ, వార్డు అధికారులు, ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు

## హుండీ ఆదాయం లెక్కింపు



మఠంపల్లి మార్చి 27 ప్రభాతవార్త. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి హుండీ ఆదాయం గురువారం లెక్కించారు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే భాస్కర్ పర్యవేక్షణలో ఉండి లెక్కింపు జరిగింది 41 రోజులకు గాను ప్రధాన హుండీ ద్వారా 604125 రూపాయలు అన్నదాన హుండీ ద్వారా30370 రూపాయలు కానుకల ద్వారా భక్తులు స్వామి వారికి సమర్పించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి, విజయ్ కుమార్ ఈవో సిరికొండ నవీన్ తెలిపారు హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సంఘం సభ్యులు అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## 29న ప్రభుత్వం తరుపున రంజాన్, ఇఫ్తార్ విందు

మేళ్లచెరువు మార్చి 27 ప్రభాతవార్త. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మూడు మండలాల స్థాయి రంజాన్ కులపెద్దల సమావేశంలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడు తూ ఈనెల 29వ తేది శనివారం సాయంత్రం మండలకేంద్రమైన మేళ్లచెరువులో మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి మూడు మండలాల ముస్లిం సోదరులం దరికీ రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరఫున ఇఫ్తా_ర్ విందును ఏర్పాటు చేశామని అన్నారు. ఇట్టి ఇఫ్తార్ విందులో మూడు మండలాల మతపెద్దలు, మసీదుల, ఈద్గాల గురువులు, అన్ని గ్రామాల్లో గల ముస్లిం కుటుంబాలు ఇఫ్తార్ విందులో పాల్గొనాలని తహసిల్దార్ కోరారు. ఈ సమావేశంలో మూడు మండలాలకు చెంది న ఈద్గా, మసీద్ పెద్దలు, కుల పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల యజమానులతో చర్చలు విఫలం

### - సమ్మెకు సిద్ధమవుతున్న హమాలీ కార్మికులు



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 ప్రభాతవార్త హుజూర్‌నగర్ పట్టణంలోని రైస్ మిల్లులో పని చేస్తున్న కార్మిక సంఘాలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులకు కూలీరేట్ల ఒప ్పందం విషయంలో జరిగిన చర్చలు విఫలమైనట్లు టీఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి గురువారం తెలిపారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో జరిగిన చర్చల గురించి ఆయనమాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 31 నాటికి కూలీ వేతన ఒప్పందం రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి కాగా యాజమాన్య ం నూతన వేతన కూలీ ఒప్పందాల విషయంలో నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 31లోగా జరిగే చర్చలలో అంగీకారం రాకపోతే సమ్మెకు సిద్ధమవుతామని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెరగకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యాలు ఈ విషయంపై పునరాలోచన చేసి కూలీ వేతనాలు పెంచాలని కోరారు. ఈ చర్చల్లో రైస్ మిల్లర్ ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలిశెట్టి లక్ష్మీనర్సింహారావు,నాయకులు గజ్జి ప్రభాకర్,గెల్లి అప్పారావు, టీఎన్‌టి యుసితోపాటు టీఆర్ఎస్‌కెవి, సిఐటియు,ఐఎన్‌టియుసి నాయకులు శీలం శ్రీను,బెల్లంకొండ గురవయ్య,పచ్చిపాల ఉపేందర్, గుండెబోయిన వెంకన్న, కంకణాల రామయ్య,పర్వతాలు,తిరపయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.





## నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.

### హాజరుకానున్న మంత్రి ఉత్తమ్

నేరేడుచర్ల, మార్చి 27 ప్రభాతవార్త రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 28 న నేరేడుచర్లలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ సురగి సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల, పాలకనీడు, గరిడేపల్లి మండలాలలోని ముస్లీం సోదరులకు సాయంత్రం 6 గంటలకు నేరేడుచర్ల పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్డులోని ఏ1 ఫంక్షన్ హాల్లో నిర్వహించే ఇఫ్తార్ విందుకు హుజూర్ నగర్ ఎమ్మెల్యే, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరవుతున్నందున ముస్లీం సోదరులు సకాలంలో హాజరై ఇఫ్తార్ విందును స్వీకరించాలని కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల జన్మదిన సంబరాలు

నేరేడుచర్ల మార్చ్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం సామూహిక విశ్రాంత ఉద్యోగుల జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారుమార్చి నెలలో జన్మించిన చావా వీరభద్రరావు , బొడ్డుపల్లి సుందరయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తడకమల శశికళ, కామా జయసుందర్ రావు, వెంపటి శ్రీనివాసరావు, రూపావత్ మంగ్య ల చే కేక్ కట్ చేయించి, పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల భవన స్థలదాత కొణతం కృష్ణారెడ్డి సంధ్య, కోశాధికారి బుద్దారెడ్డి కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ ,జిల్లా కార్యదర్శి జిలకర రామస్వామి కొప్పుల రంగారెడ్డి, ఎస్ బోస్, పులిజాల వెంకట రమణారావు , థెరిసా తదితరులు పాల్గొన్నారు

## నేడు కోదాడలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

గరిడేపల్లి, మార్చి 27, ప్రభాతవార్త :కోదాడ పట్టణంలో శుక్రవారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి నరేష్ కోరారు. కోదాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఎవరికైనా ప్రధానంగా ఎంతకీ మానని పుండు, రొమ్ము ప్రదేశంలో కురుపు, శరీరం లో ఏ ఇతర భాగం లోనైన వాపు, గట్టిపడటం తోపాటు గొంతు బొంగురు పోవడం, పుట్టుమచ్చలు కానీ పులిపిరి కాయలలో గాని పరిమాణంలో మార్పులు రావడం, జీర్ణ వ్యవస్థకు సంబంధించి అజీర్తి ఆకలి లేకపోవడం మింగేటప్పుడు కష్టంగా ఉండడం జీర్ణ వ్యవస్థ పద్ధతిలో మలమూత్ర విసర్జన పద్ధతుల్లో ఆకస్మిక మార్పులు రావడం మహిళలలో రుతుస్రావంలో ఆకస్మిక మార్పులు రావడం లాంటి లక్షణాలు ఉంటే వారందరూ క్యాంపుకు వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

గరిడేపల్లి, మార్చి 27, ప్రభాతవార్త : మండలంలోని రాయని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం 1 స్పెషల్ క్యాంపులో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయని ప్రిన్సిపల్ రామారావు తెలిపారు. దీంతో ఎంతోమంది సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి విషయాలపై అవగాహన కలిగిన విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు స్నేహితులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తపడే విధంగా చైతన్య పరచాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగార్జున, బాలరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్పాస్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి



ఆలేరు, మార్చి 27 ప్రభాతవార్త

గుండ్ల గూడెం రైల్వే గేట్ వద్ద అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు మండల ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ పటేల్ గూడెం నుండి ఆలేరు తహసీల్దార్ కార్యాలయం వరకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 12 కిలోమీటర్లు ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు. గుండ్లగూడెం , శ్రీనివాస పురం , పటేల్ గూడెం ఇతరగ్రామాలకు వెళ్లడం కోసం ఉన్న రహదారి మొత్తం గుంతల మయంగా మారిందని వెంటనే రోడ్డు మరమత్తులు చేయాలని , గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేయాలని , దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించడం కోసం తీసిన కాలువలకు నీరు తీసువచ్చి ఇక్కడి రైతాంగానికి సాగు నీరు అందించాలని,.ఎండిన ప్రతి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. వినతి పత్రం అందజేశారు..ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం ఏ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సూదగాని సత్యరాజయ్య , జూకంటి పౌల్, నల్లమాస తులశయ్య , పిక్క గణేష్ , మిట్ట శంకరయ్య , చౌడబోయిన యాదగిరి ,గ్యార అశోక్, దాసి శంకర్ ,బొమ్మగంటి లక్ష్మీ నారాయణ,గ్యార బాస్కర్ ,చెక్క పరిశరాములు,కొండా సుధాకర్ రెడ్డి ,అందే అంజయ్య ,ఉపేంద్ర , పోశమ్మ , పార్వతమ్మ , సోములు , అంజమ్మ , రేణుక , అండాలు తదితరులు పాల్గొన్నారు.

## బైరపాక స్వామి కి సాహిత్య పురస్కారం

మోటకొండూర్ మార్చి27 ప్రభాతవార్త



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన యువకవి, రచయిత బైరపాక స్వామికి 2025 సంవత్సరానికి గాను శ్రీ విశ్వావసు ఉగాది సందర్భంగా జిల్లా స్థాయి సాహిత్య అవార్డు అందుకున్నారు. గురువారం జిల్లా స్థాయి కవిసమ్మేళనం రాయగిరి రాధాకృష్ణన్ పంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు కార్యక్రమంలో బైరపాక స్వామికి సినిగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ సాహిత్య పురస్కారం అందజేసి మాట్లాడారు. స్వామి కలంలోంచి విశ్వఘోష, తెలుగు పతాక, తెలంగాణ బతుకమ్మ, తెలంగాణ పల్లెపాట, ఆకలి మంటలు వంటి గ్రంథాలు ఇప్పటికే వెలువరించడం అభినందనీయమని తెలిపారు.. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య సభా అధ్యక్షత వహించగా, ఆచార్య కట్టా ముత్యం రెడ్డి, సద్ది వెంకట్ రెడ్డి, బండిరాజుల శంకర్ తో పాటు పలువురు కవులు పాల్గొన్నారు. స్వామి సాహిత్య పురస్కారం అందుకోవడం పట్ల గ్రామస్తులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

మాడుగులపల్లి, మార్చి 27ప్రభాత వార్త

గంధ్రవాని గూడెం గ్రామానికి చెందిన కంచర్ల లచ్చిరెడ్డి తండ్రి బిక్షా రెడ్డి ( 50) సంవత్సరాలు, గత నాలుగు నెలల నుండి మతిస్థిమితం సరిగా లేక



బాధ పడుతూ, ఎటువడితే అటు తిరుగుతూ ఇంటి నుంచి తప్పిపోతు దేవాడనీ, రెండు రోజుల క్రితం కూడా రాత్రి సమయంలో దేవతలవారి గూడెం వెళ్లగా ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొని రావడం జరిగిందని నిన్నటి రోజున మేకల కాపలికి వెళ్ళొచ్చిన తర్వాత, తన వ్యవసాయ బావి వద్ద వేప చెట్టుకు లుంగితో ఉరివేసుకొని చనిపోయి కనిపించినట్లు మృతుని యొక్క చిన్న కొడుకు సూర్యనారాయణ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు, అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.

## రఘునాథపురంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

రాజాపేట, మార్చి 27 ప్రభాతవార్త



రఘునాథపురం గ్రామంలో ఆలేరు కు చెందిన ఎస్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్. ఎస్. ఎస్. (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసారు. కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కమటం రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శీతాకాలం, వేసవికాలం ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఏడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు గురించి యోజన చేయడం ఎన్.ఎస్.ఎస్. యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అనురాధ, కళాశాల లెక్చరర్ సింగం అనిల్ కుమార్, గ్రామ పెద్దలు బిట్ల వెంకటేశ్వర్లు, పోషయ్య, వెంకటేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సర్కారుకు అలవాటైపోయింది :

రాజాపేట, మార్చి 27 ప్రభాతవార్త



న్యాయమైన సమస్యల సాధన కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయించడం రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటు అయిపోయిందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. గురువారం జాల గ్రామం లో ఉదయం స్వగృహం నుండి మధుసూదన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సొంత పూచికత్తు పై విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పెండింగ్ బిల్లుల మంజూరి కోసం సర్పంచులు చేస్తున్న న్యాయపోరాటం అక్రమ అరెస్టులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అక్రమ అరెస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శకు గురవుతూ ప్రజల్లో చులకన భావం ఏర్పడిందన్నారు.

## రాజపేటలో అక్రమ దర్గా షెడ్డు నిర్మాణం తొలగించాలి

రాజాపేట, మార్చి 27 ప్రభాతవార్త

రాజపేటలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడకు ఆనుకొని అక్రమంగా చేపడుతున్న దర్గా షెడ్డు నిర్మాణం తొలగించాలంటూ బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్ కోరారు. గురువారం ఇమ్మడి ఓం ప్రకాష్ విన్నపం మేరకు అక్రమ దర్గా షెడ్డు నిర్మాణం పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేశారు. అక్రమ షెడ్డు నిర్మాణం గతంలో కూల్చివేయగా, తిరిగి అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణం చేపడుతున్నారని శ్రవణ్ ఆరోపించారు. గతంలో తహసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపిఓ, కార్యదర్శి లకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందనలేదని విమర్శించారు. సున్నితమైన ఇట్టి అంశాన్ని మత ఘర్షణలకు తావీయకుండా అధికారులు అక్రమ షెడ్డు నిర్మాణం తొలగించాలని లేనిపక్షంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తొలగించబడు తుందని శ్రవణ్ హెచ్చరించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ గడువు పొడిగించాలి

..ఆలేరు మార్చి 27 ప్రభాతవార్తా

ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ చేసుకొనుటకు గడువును పొడిగించాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మండల కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు పథకాలలో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, యువ వికాస్ పథకం చేసుకొనుట కోసం నిరుద్యోగులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పడిగాపులు కాస్తున్నారు కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం వేచి చూస్తున్నారు కార్యాలయంలోని సిబ్బంది నిరుద్యోగులను చిన్న చూపు చూస్తున్నారు ఏదో కుంటి సాకులు చెబుతూ ఆన్లైన్ సర్వర్ బిజీ ఉందంటూ ధ్రువపత్రాలను ఇవ్వకుండా నిరుత్సానికి గురి చేస్తున్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాసిల్దార్ కార్యాలయాల్లో సిబ్బందికి తగిన ఆదేశాలు జారీచేసి నిరుద్యోగుల ధ్రువపత్రాలను అందించే విధంగా కృషి చేయాలనీ కోరారు.

## ఉత్సవ కమిటీ సభ్యులుగా ఎలందర్

మోటకొండూర్ మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన ఒయు జెఏసి నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కంకల ఎలేందర్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమితులు అయినట్లు కంకల ఎలేందర్ తెలిపారు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరులు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుడిగా నియమితులైన కంకల ఎలేందర్ ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు

యాదగిరి గుట్ట



వార్త

## గుండెలమ్మ గుడి శంకుస్థాపన.



ఆలేరు మార్చి 27 ప్రభాతవార్త

ఆలేరు నగర పురపాలక సంఘం 6 వ వార్డు బహదూర్ పేట లో నూతన గుండెలమ్మ గుడి నిర్మాణం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా పంబాల పూజారి కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,ఏ ఎం సీ మాజీ డైరెక్టర్ కుండె. సంపత్, కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వట్టిపల్లి. శ్రీనివాస్, సంగి మైసయ్య, కమ్మంపల్లి శ్రీరాములు, సింగిల్ విండో డైరెక్టర్ కూళ్ల సిద్దులు, దొంతుల ఎల్లేష్,రాములు, అంగడి ఆంజనేయులు, పల్లె మహేష్, వస్పరి అయిలయ్య, బాలయ్య, కుమ్మరి పద్మ, భారతమ్మ, వస్పరి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి

రాజపేట, మార్చి 27 ప్రభాతవార్త



ప్రజల రైతుల సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని, అవసరమైన ధ్రువీకరణ పత్రాల పంపిణీలో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారని తహసిల్దార్ అనిత అన్నారు. తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రకర్ అనిత ను గురువారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమోళి బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, జగదీష్, మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు.

రాజాపేట, మార్చి 27 ప్రభాతవార్త.



మహిమాన్వితం, అతి పురాతనమైన, కోరిన కోరికలు తీర్చే సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని గురువారం పరమశివుడికి విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త, నాళ్ల శేఖర్ పద్మ దంపతులు, రంగ నర్సింలు లక్ష్మి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం, వివిధ ఫలరసాలతో సప్తవర్ణాలతో అభిషేకాలు అన్నపూజ ఇతర విశేష పూజలు జరిగాయి. . ఈ కార్యక్రమంలో బిర్రు శ్రీనివాసులు, బిర్రు లక్ష్మీ, బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కూనూరు బిక్షపతి, నంగునూరు రాజు, పెద్ది సంతోషిని, ఉప్పల స్వప్న, మాశెట్టి శ్రీనివాసులు శోభారాణి, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, మార్చ్ 27 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి తుప్పుడు కనకయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు తుప్పుడు మల్లయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల కృష్ణయ్య, సంగి కిష్టయ్య , కూకట్ల మల్లయ్య, కుకుట్ల ఐలయ్య ,శాగరాజు పాల్గొన్నారు

# విద్యార్థులు యువత ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి



*తుంగతుర్తి. మార్చి 27. ప్రభాతవార్త*

యువత ,విద్యార్థిని, విద్యార్థులు మత్తుమందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటిని అలవాటు చేసుకుంటే ప్రాణాంతకం అవుతుంది అని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య అన్నారు. గురువారం సైబర్ నేరాలు, డ్రగ్స్ ,ఇంటర్నెట్ ఉపయోగం లపై విద్యార్థిని విద్యార్థులకు యువతకు మైనారిటీ గురుకుల పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మోసాలకు ఎవరు గురికా వద్దని అన్నారు .బ్యాంక్ ఖాతా ఏటీఎం నెంబర్లను ఇతరులు ఎవరికి తెలపరాదని సూచించారు. మెసేజ్లతో వచ్చే బ్లూ లింకులను అనుసరించి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు .యువత రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకొని వాహనాలు నడపాలని నియమాలను అతిక్రమించినట్లయితే జరిమానా విధించబడుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే 100 కు డయల్ చేయాలని సూచించారు. బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయరాదని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలలో ఉంచరాదని తెలిపారు. గంజాయి మత్తుమందుల వివరాలు తెలిసినప్పుడు ఆ వివరాలను పోలీసులకు తెలియపరచాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని సూచించారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ ఆదేశాలతో తుంగతుర్తి పోలీసులు నిర్వహించిన అవగాహన సదస్సులో పాఠశాల ప్రిన్సిపల్ ఉమా రెడ్డి ,కానిస్టేబుల్ రవి కుమార్, రమేష్, సాయి పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య గోపయ్య ఈశ్వర చారి కృష్ణులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం 36 వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు తోపా పంపిణీ చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ ఈరోజు తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోపాను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల ఈ నమ్మకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, అబ్బాస్,మురళి, జావీద్, లక్ష్మీ మ్రనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.





## తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్నపర్తి జ్ఞాన సుందర్

*తుంగతుర్తి. మార్చ్ 27 ప్రభాతవార్త*



తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికల అధికారి నాగరాజు ఆధ్వర్యంలోన్యాయవాది అన్నపర్తి జ్ఞాన సుందర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షునీ ఎన్నికల సందర్భంగా జ్ఞానసుందర్ కు పోటీగా న్యాయవాది తాళ్లపల్లి సత్యనారాయణ నిలవడంతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో న్యాయవాదులు రెండుగా చీలిపోయి ఓట్లు వేయడంతో మెజార్టీ ఓట్లు సాధించిన అన్నపర్తి జ్ఞాన సుందర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగాకారింగుల వెంకటేశ్వర్లు. జనరల్ సెక్రెటరీగా ఎండి పర్వీన్. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా. గుగులోతు రాజారాం. ఈసీ మెంబర్గా బానోత్ ప్రతాప్. కోశాధికారిగా. బానోతు సతీష్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భారతదేశం అధ్యక్షుడు అనపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ తాను తుంగతుర్తి న్యాయస్థానం సొంత భవనం కోసం అనాదిగా పోరాటం చేస్తూనే ఉన్నానని ఇప్పటికే భవన నిర్మాణానికి స్థలం ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు. అంతేగాక భవన నిర్మాణానికి సైతం తాను కృషి చేయనున్నట్లు తెలిపారు. న్యాయస్థాన పరిధిలోని న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు .ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన జ్ఞాన సుందర్ ను పలువురు న్యాయవాదులు అభినందించి సన్మానించారు.

# వార్త కథనంతో అప్రమత్తమైన ఆన్‌లైన్ గేమ్ ప్రమోటర్

### ...సోషల్ మీడియాలో ప్రమోట్ చేసిన బెట్టింగ్ వీడియోలు తొలగింపు
### భారీ మొత్తంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌లకు ప్రాధాన్యత
### గతంలో నార్కోటిక్ డ్రగ్స్ కేసులో నిందితుడుగా ఉన్నట్లు సమాచారం
### అయినా సదరు ఆన్‌లైన్ ప్రమోటర్ తన తీరుమార్చుకోని వైనం
### మాల్ పట్టణ యువకులే అతని టార్గెట్‌గా ముందుకు

*చింతపల్లి,27మార్చి,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా మాల్ పట్టణ పరిధిలోని యువకులే టార్గెట్‌గా హైద్రాబాద్ వనస్థలిపురంలోని ఆర్ఎస్ఎస్ ఫ్యాషన్‌ను అడ్డాగా పెట్టుకుని ఖరీదైన కార్లు,నోట్ల కట్టలను చూపిస్తూ ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడటంవల్లనే వచ్చాయని యువతను నమ్మిస్తూ బెట్టింగ్‌లు,ఆన్‌లైన్ గేమ్ ఊబిలోకి దించుతున్న ఓ ప్రమోటర్ గురించి సోమవారం వార్త దినపత్రికలో ప్రచురించిన వార్త కథనానికి పోలీసులు స్పందించలేదుకానీ,ప్రమోటర్ మాత్రం వెంటనే అప్రమత్తమయ్యాడు.పరిస్థితి చెయ్యిదాటిపోయే ప్రమాదం ఉందని గ్రహించిన గేమ్ ప్రమోటర్ తన సోషల్ మీడియాలో తను ప్రమోట్ చేసిన బెట్టింగ్ వీడియోలు డిలీట్ చేశారు.అతని స్వస్థలం నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల సరిహద్దు ప్రాంతంలోఉన్న మాల్ పట్టణ పరిధిలోని గోడకొండ్ల గ్రామం కావడంతో ఆ గ్రామంలో అప్పుడప్పుడు ప్రత్యక్షమై తనదైన శైలిలో స్థానిక యువకులను ఆన్‌లైన్ పందాల ఊబిలో దింపి వారి జీవితాలను చిత్తు చేస్తున్నా,పోలీస్ అధికారులు అతని ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోవడంతో ఇదే అదనుగా భావించి అతను యదేచ్ఛగా రెచ్చిపోయి యువతను ఆకర్షించి కోట్లు దండుకుంటున్నాడని,అంతేకాదు స్థానిక యువకులను డ్రగ్స్,గంజాయి లాంటి మత్తుకు బానిసలను చేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌వైపు వారిని మల్లిస్తూ ఉండేవాడని స్థానికంగదా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యాపారం రోజురోజకూ పెరుగుతున్న నేపథ్యంలో అమాయక యువకులు ఈ మాయలో పడి తమ ఆర్థిక పరిస్థితిని దిగజార్చుకుంటున్నారు. దినపత్రికలో కథనం రావడంతో ఎలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో ఉన్న గత వీడియోలు తొలగించి జాగ్రత్త పడుతూ ప్రస్తుతం ఐపిఎల్ ఫీవర్ ప్రారంభమైన నేపథ్యంలో భారీ మొత్తంలో ఐపిఎల్ బెట్టింగ్‌లు కొనసాగిస్తున్నట్టు సమాచారం.ఇప్పటికైనా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై సదరు ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమోటర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలి


*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

పోచంపల్లి పట్టణం నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి పూర్వపు రోడ్డు అయినా రేవణపల్లి నుండి పెద్దరావులపల్లి వరకు ఏర్పడ్డ రోడ్డు గుంతలను పూడ్చి, ఆ రోడ్డును డబల్ రోడ్డుగా మార్చి వేయాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం సిపిఎం పోచంపల్లి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలని, మండల పట్టణంలో పేరుకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని పెద్దరావులపల్లిలో పాదయాత్రలో ప్రారంభించి, తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రానికి పూర్వపు రోడ్డు అయినా పెద్దరావులపల్లి రోడ్డు డబల్ రోడ్డుగా మారిస్తే జిల్లా కేంద్రానికి అవసరాలరీత్యా వెళ్లేవారికి 8 కిలోమీటర్లు తగ్గుతుందని, టోల్ ప్లాజా సమస్య కూడా తీరుతుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ రోడ్డుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న సింగిల్ రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల గురవుతున్నారని ఆ గుంతలను పూడ్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష మ్మయ్య, పోన్నమోని కృష్ణ , పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నెలకంటి జంగయ్య, కల్కూరి బిక్షపతి, పత్తి బిక్షపతి, బోయినపల్లి పుష్పలత, బేతి కమలమ్మ, కోట అశోక్, సామ జంగారెడ్డి, నాయకులు కంజర్ల అశోక్, వారాల మల్లారెడ్డి, కోట రమేష్, ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, రాజు, అనసూయ, మరి సోమయ్య, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, గూని బిక్షపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## భర్త యాదిలో కంటతడి పెట్టిన మంత్రి సీతక్క

*ఘనంగా కుంజ రాము 20వ వర్ధంతి సభ*

కొత్తగూడ మార్చి 27 ప్రభాత వార్త అమరుడు వ్యాఫోటోధిలో మా ఊళ్లో మా రాజ్యం అని నినదించి ఆదివాసి భవిష్యత్తు తరాల కోసం జల్.. జంగల్.. జమీన్ ఉద్యమస్ఫూర్తితో కుంజ రాము పోరాట బాట అమరుడు అయ్యాడని,ఆయన ఆశ సాధన కోసం ఉద్యమించాలని విమలక్క అన్నారు. గురువారం మండలంలోని మొండ్రాయి గూడెం గ్రావ ఎపంచాయతీ లోని మోకాళ్ళపల్లి గ్రామంలో మంత్రి సీతక్క భర్త అయిన కుంజ రాము వర్ధంతి సభ నిర్వహించిన ఆదివాసి సంఘాలకు ఆయన ఉద్యమ సహచరులకు పేరుపేరునా ధన్యవాదాలు మంత్రి సీతక్క తెలిపారు.



# శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అన్నదానం

<u>*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*</u>

చౌటుప్పల్ మున్సిపాలిటీలో వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కల్యాణోత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వడిబియ్యం కార్యక్రమం నిర్వహించి గురువారం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఉత్సవాలకు సహకరించిన భక్తులకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, గౌరవ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, బడుగు మాణిక్యం, చింతల ప్రభాకర్‌రెడ్డి, ఉష్కాగుల శ్రీను, ఊదరి శ్యామ్, ఎలుకరాజు మల్లేశం, కానుగు శేఖర్, తూర్పునూరి మల్లేశం, తూర్పునూరి నర్సింహా, ఆరుట్ల లింగస్వామి, నకరకంటి శ్రీశైలం, చెవ్వగోని మహేష్, ఉయ్యాల



పల్లవి, బడుగు పద్మ, ఊదరి యాదయ్య, నల్ల గణేష్ యాదవ్, బాల్యం వెంకటాచలపతి, చెవ్వగోని రమేష్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అన్నదాన పోషకులు డా॥శ్వేతా ప్రియాంక-సుదీర్, ఆలయ అర్చకులు పగిడోజు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## బెంగుళూరు బేకరీపై మున్సిపల్ అధికారులు దాడులు

<u>*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*</u>




చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో గల బెంగుళూరు బేకరీపై మున్సిపల్ అధికారులు గురువారం మెరుపుదాడులు నిర్వహించారు. బేకరీలో ప్లాస్టిక్ కవర్లు, గడువు ముగిసిన బ్రెడ్స్, ఇతర తిను బండారాలు తయారు చేసిన తేదీ, గడువు ముగిసిన తేదీ తెలిపే లేబుల్స్ లేవని గుర్తించి షాపు యజమానికి రూ.5 వేల జరిమానా విధించారు. మున్సిపాలిటీలోని అన్ని బేకరీలు, హోటల్స్ ఇతర తిను బండారాల షాపుల్లో గడువు ముగిసిన తిను బండారాల నిల్వలు ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి హెచ్చరించారు. తనిఖీల్లో మున్సిపల్ మేనేజర్ డి.శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ కె.హనుమాన్ ప్రసాద్, టి.రఘుపతి, పి.లింగయ్య, వార్డు అధికారులు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు. కాగా మున్సిపాలిటీలోని గృహ, వ్యాపారముల ఆస్థిపన్ను బకాయి దారులు తమ ఆస్థిపన్ను ను ఈ నెల 31వ తేదీ వరకు చెల్లించినట్లైతే వడ్డీలో10 శాతం చెల్లించి 90 శాతం మాఫీ పొందగలరని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అదే విధంగా ఎల్ఆర్ఎస్ స్కీం 25 శాతం రిబేట్‌ను ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని, అనధికార లే అవుట్‌లో ఆగస్టు 2020కు ముందు ప్లాట్స్ కొనుగోలు చేసి రూ.వెయ్యి రుసుముతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారందరు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి ప్లాట్‌ను రెగ్యూలరైస్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి కోరారు.

## ఘనంగా మారెమ్మ తల్లి జాతర వేడుకలు

<u>*త్రిపురారం. ప్రభాతవార్త:*</u>



మండలంలోని రాగడప గ్రామంలో వేంచేసి ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం మారెమ్మ తల్లి వార్షిక జాతర వేడుకలు గురువారం సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని పలు గ్రామాల తో పాటు, దామరచర్ల,అడవిదేవుల మండలాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రముఖుల ప్రత్యేక పూజలు.... మారెమ్మ తల్లి దేవాలయ జాతరలో భాగంగా సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు ఆలయ పూజారి నామ నాయక్ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ము డీ మాళ్ల బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, మైలారు శెట్టి సైదయ్య, ధనవత్ పద్మ, బొల్లం వెంకటేశ్వర్లు, గట్టి గొర్ల పెద్దు లు యాదవ్ తదితరులు న్నారు.

## వావిళ్లపల్లి సంతకు రూ.4.40 లక్షలు



<u>*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 27 ప్రభాతవార్త*</u>

సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లిలో ప్రతి శనివారం నిర్వహించే ఆవులు, మేకలు, కూరగాయలు, చిరు దుకాణాల సంత వేళం పాటను గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వేళం పాటలో 13 మంది పోటీ పడగా రూ.4.42 లక్షలకు మునుగోడుకు చెందిన పందుల శ్రీను వేళం పాట పాడి సంతను కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, ఎంపిఓ నర్సింహారావు తదితరులున్నారు.


## గోవర్ధన్‌కు వాటర్ బెడ్ అందజేసిన ముద్దంగుల నర్సింహా

<u>*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 27 ప్రభాతవార్త*</u>

సంస్థాన్‌నారాయణపురం మండలం వెంకంబావికి చెందిన పానుగోతు గోవర్ధన్ గత పదేళ్ల నుంచి మంచానికే పరిమితమై దీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దయనీయ స్థితిని తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తితో జిల్లా కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నర్సింహా స్పందించి వెంటనే యువకుడికి వాటర్ బెడ్‌ను సమకూర్చి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్, భిక్షపతి నాయక్, గుత్తా ప్రేమ్ చందర్‌రెడ్డి, ఏపూరి సతీష్, దోనూరి జైపాల్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, మన్నె నర్సిరెడ్డి, రమణారెడ్డి, బాలు నాయక్, మాధవరెడ్డి, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, బద్దుల యాదగిరి తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పద్మ అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,

<u>*వేములపల్లి,మార్చి 27ప్రభాత వార్త:*</u>



వేములపల్లి మండలానికి చెందినట ఎవంటి తాజా మాజీ ఉప సర్పంచ్ అమ్మిరెడ్డి పద్మ మార్చి 25 తారీకు, సూర్యాపేట జిల్లా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన తెలిసినది. మృతి చెందిన పద్మ అంత్యక్రియలు గురువారం నిర్వహించగా ఆమె మృతదేహాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకుల స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లబోతు భాస్కరరావు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయ్ సింహ రెడ్డి, మాలి కంతరెడ్డి తాజా మాజా ఎంపీటీసీలు, తాజా మజా సర్పంచులు పార్టీలకతీతంగా పలువురు ముఖ్య నేతలు సందర్శించి నివాళులర్పించారు. ఆమెకి ఇద్దరు అమ్మాయిలు, ఒక బాబు ఉన్నట్టు సమాచారం




## చౌటుప్పల్ బార్ అసోసియేషన్‌కు నామినేషన్ల స్వీకరణ




<u>*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*</u>

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా గురువారం నామినేషన్ల ప్రక్రియలో పలువురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అధ్యక్షునిగా బాల్యం వెంకటాచపతి, ఉపాధ్యక్షులుగా రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా జెల్లా రమేష్, స్పోర్ట్స్, కల్చర్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేగంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ ఖయ్యూం పాషా, సి.కిరణ్‌లు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నికల అధికారులుగా కానుగుల వెంటకయ్య, బెన్నూరు రాధాకిషన్‌రావులు వ్యవహరించారు. ఈ నెల 28వ తేదీ వరకు నామినేషన్ల ప్రకియ కొనసాగుతుందని, ఈ నెల 29న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉప సంహరణ గడువు ఏప్రిల్ 1వతేదీ, ఎన్నికలు, కౌంటింగ్ ఏప్రిల్ 3వ తేదీన నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## చౌటుప్పల్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణాల్లో

### నాణ్యతా ప్రమాణాలకు తీలోదకాలు

### డ్రైనేజిలో పడిపోయిన మోటార్ సైకిల్.. వ్యక్తికి గాయాలు

<u>*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*</u>



చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సర్వీసు రోడ్డు వెంట నిర్మాణం చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని పట్టలు వాసులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కాంప్లెక్స్ ముందు భాగంలో డ్రైనేజి కాలువ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటింకపోవడంతో మోటార్ సైకిల్ ఒక్క సారిగా డ్రైనేజి కాలువపైకప్పు కూలి అందులో పడిపోయింది. దీంతో మోటార్ సైకిల్‌పై ఉన్న వ్యక్తిగా గాయాలు అయ్యాయి. వెంటనే సమీపంలో ఉన్న వాణిజ్య సముదాయాల నిర్వాహకులు అక్కడికి చేరుకుని డ్రైనేజిలో ఇరుక్కపోయిన మోటార్ సైకిల్‌ను బయటికి తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని నాణ్యతా ప్రమాణాలు పాటించి డ్రైనేజి కాలువ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు

## నేడు సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం

<u>*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*</u>

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 28న ఉదయం 11 గంటలకు సహకార సంఘం ఆవరణలో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని సిఇఓ ఎరుకల రమేష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమయానికి సభ్యులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ అవలంబించే ప్రజా వ్యతిరేక విధాలను ఎండగట్టాలి

*భువనగిరి ,మార్చి 27 ప్రభాతవార్త :*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడం కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఎక్కడికి అక్కడ ఎండగట్టాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఆమె జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 వసంతాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ నిర్వహించే రజితోత్సవాలను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు హనుమకొండలో ఏప్రిల్ 27న జరిగే బహిరంగ బహిరంగ సభకు తరలి వెళ్లడానికి కావాల్సిన వాహనములు ఏర్పాట్ల .గురించి, ముఖ్యంగా అన్ని గ్రామాల నుంచి పెద్దఎత్తునకార్యకర్తలు ,నాయకులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్ల పై చర్చించడం జరిగిందన్నారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నాయకుల సొంత వాహనాల ద్వారా 600 వాహనాలు,




అదేవిధంగా 200 బస్సులు ఏర్పాటు చేసుకుని వెళ్లాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతాంగాన్ని ఆదుకోవాలని, రుణమాఫీ అందని రైతులకు వెంటనే రుణమాఫీ నిధులు అందించాలని, రైతు భరోసా పేరిట మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు రైతులకు బాకీ పడ్డ డబ్బులన్నీ వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నాళ్లకు మాత్రమే ఇస్తామని మోసం చేస్తుందని, అన్ని పంటలకు బోనస్ అందించాలని చెప్పి ఈ సమావేశం డిమాండ్ చేస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తీర్మానించడం జరిగిందని ఆమె తెలిపారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఆయిల్ ఫైడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ఫ్ లక్ష్యాలను సమన్వయంతో అధిగమించాలి



*భువనగిరి మార్చి 27 ప్రభాతవార్త:*

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా



సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని, దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారుఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత , డి.ఈ.ఓ. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమనేత మందుల సామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలి

## .మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి

*..నూతనకల్.. మార్చి 27 ప్రభాతవార్త..*



ఉద్యమనేత, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాలకు పైగా పనిచేసిన, తన వంతు కర్త వ్యాన్ని నిర్వహించిన తుం గతుర్తి శాసనసభ్యులు మం దుల సామేల్ కు మంత్రివర్గ విస్తర ణలో అవకాశం కల్పించి, మంత్రివర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మందుల సామేల్ కు మంత్రి పదవి రావడం ద్వారా అన్ని రకాలుగా వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని, తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలను దృష్టిలో ఉంచుకొని మందుల సామేలు గెలుపు మెజారిటీని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తుంగతుర్తి ప్రజలకు, మందుల సామేల్ కు న్యాయం చేసి తుంగతుర్తి అభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్షి ంచారు.

# భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*.నూతనకల్.. మార్చి 27 ప్రభాతవార్త.*



.మన గ్రోమోర్ కేంద్రం, ఐసిఐసిఐ బ్యాంకు ఒప్పందంతో ఇచ్చే వ్యక్తిగత భీమా సౌకర్యాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మన గ్రోమోర్ డిజీవో బొడ్డుపల్లి అంజయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రైతులతో పాటు సామాన్య ప్రజలు కూడా 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయస్సు వరకు అర్హులని తెలిపారు. సంవత్సరానికి కేవలం 100 రూపాయలు చెల్లిస్తే రోడ్డు చాలు ప్రమాదం, పిడుగుపాటు, పాము కాటు, విద్యుత్ షాక్ వంటి నాలుగు విదాలుగా ప్రమాదం జరిగి మరణిస్తే రెండు లక్షల రూపాయలు మన గ్రోమోర్ సెంటర్ చెల్లిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన ఎర్రబోయిన లింగయ్య పాడి గేదే మంగళవారంమేత కోసం గ్రామానికి చెందిన కొండేటి వెంకటయ్య పొలంలోకి మెల్లగా ప్రమాదవశాత్తు వ్యవసాయ విద్యుత్ నియంత్రి క ద్వారావిద్యుత్ సరఫరా అయ్యే ఎర్త్ తీగ కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధితుడి తో కలిసి గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ మునగ శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు. ఈ ఘటనలో సుమారు 80000 రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

# పాఠశాలలో విద్యార్థుల ర్యాలీ

*ఆత్మకూరు(ఎం) మార్చి 27 ప్రభాతవార్త:*



రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొరటికల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. వెంకన్న ఆధ్వర్యంలో విద్యార్థి, విద్యార్థులు గురువారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం మనగడకు ప్రాణవాయువుగా మొక్కలే దిక్కు అని అన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని చెరువులను సందర్శించి, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దటినీ గుర్తించి, ప్రతి గ్రామంలో చెరువులను, కుంటలను, అడవులను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆ గ్రామంలోని అతి పెద్ద మర్రి చెట్టును సందర్శించి దానిపై నివసిస్తున్న వివిధ జీవులకు ఇదే నివాసం అని తెలిపారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలు అని ప్రతి ఒక్కరూ రాబోయే రోజులలో మొక్కలను నాటాలని కోరారు. గ్రామాల్లో పెద్ద పెద్ద వృక్షాలు ఉండటం లేదని అందుకే వర్షాలు పడడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వామి, రవి, వర ప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఉచిత ఆరోగ్య శిబిరం

*భువనగిరి రూరల్ మార్చి 27 ప్రభాతవార్త*



:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. చల్లా జయశ్రీ, వైద్య బృందం శిబిరంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్లు డాక్టర్. శేక్ హమీద్ పాష, జంపాల అంజయ్య, డివిజన్ కమిటీ డైరెక్టర్ ఐలెని రాంరెడ్డి, యూత్!!జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్పి ఉపేందర్ రావు, పట్టణ కమిటీ డైరెక్టర్ కుకుటపు. చంద్ర శేఖర్, ఎస ీ. స్పం దన, వెంకాయమ్మ సిస్టర్, లావణ్య, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ, సెక్రెటరీ డాక్టర్. ఆశ్లేష, సభ్యులు, దొంత సు పాలుగొన్నారు.

# ఎ సి ఎస్ సర్వసభ్య సమావేశం

*తిరుమలగిరి మార్చి 27 ప్రభాతవార్త.*




పి ఎ సి ఎస్ మహాజన సభ సమావేశం తిరుమలగిరి సంఘ కార్యాలయంలో అధ్యక్షులు పాలేపు చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం జరిగింది చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ మాట్లాడుతూ యాసంగి పంట వస్తున్నదున ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ ఆధ్వర్యంలో నిర్వహించాలని, రైతులకు రుణాలు మంజూరు, ఎరువుల పంపిణీ చేయుట ఏర్పాటు కొత్త రైతులకు పంట రుణాలు మంజూరు చేయావలసి ఉందని చెప్పారు. ఈ సమవేశంలో చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, డైరెక్టర్లు బానోత్ కిష్టు నాయక్, భూతం రవీందర్, రావుల సత్తయ్య, పంది అవిలయ్య, లావుడ్యా రంజా నాయక్, లోడే అవిలయ్య, వంగాల స్వర్ణలత సి ఈ ఓ బి. వినయ్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహ్లాదం మాటున అన్నీఅనర్థాలే

**ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులుపట్టించుకోని అధికార యంత్రాంగం**

**ప్రమాదకరమైన మొక్కలను తొలగించాల్సిందే**



*భువనగిరి, మార్చి 27 ప్రభాతవార్త:*

కోనోకార్పస్ మొక్కలతో ఆరోగ్యానికి పెను ముప్పు వాటిల్లే ప్రమాదం నెలకొన్నదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ప్రస్తుతం కొనసాగుతున్న శాసనసభ సమావేశాల్లో సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రజలకు ప్రాణాంతకంగా మారిన కోనో కార్పస్ మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో కోనో కార్పస్ మొక్కల పెరుగుదలపై యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆందోళన మొదలైంది. పర్యావరణంలోని అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయనిఅనుకోకూడదని, హాని చేకూర్చే చెట్లూ కూడా ఉన్నాయనిపర్యావరణ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అటువంటి ప్రమా దకరమైమొక్కల్లో కోనో కార్పస్ఒ కటి. మాంగ్రూవ్ మొకలుగా పిలిచే వీటిని అవగాహన లేక రోడ్లపక్కన, డివైడర్ల మధ్యలో విరివిగా నాటారు. ఇది అమెరికాలోని ఫ్లోరిడా తీరప్రాంతా నికిచెందినది. అక్కడి మడఅడవుల ప్రాంతాల్లోపెరుగుతుంది. చక్క నిఆకృతి, చ ూడ ముచ్ ్టగా ఉండడంతో అం దరికీ ఆకర్షణ ీయంగా మారింది. తొందరగా ఎదగ ్డం దీని ప్రతే ్యకత. మ ంచినీటిపైపులనుఎ గలగొట్టేస్తున్నా యి. భూగర్భ తీగలను అల్లుకునిసమస్యను తెస్తు న్నాయి. ఇంతటి ప్రమాదకరమైన చెట్లు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల ,మోత్కూరు ,పోచంపల్లి, చౌటుప్పల్ ,ఆలేరు, మోటకొండూర్, యాదగిరిగుట్ట ,రాజాపేట ,భువన ్గిరి ,రామన్నపేట ,వలిగొండ తదితర మండలంలో పరిధిలో ఈ కోనో కార్పస్ మొక్కలు నేటికీ పెరుగుతూనే ఉన్నాయి. కోనోకార్పస్ వృక్షాల పుప్పడి అత్యంత ప్రమాదకరమైనదని, కరోనా సోకిన వ్యక్తి శ్వాసకోశ సమ స్యలతో ఎలా ఇబ్బందిపడతాడో ఈ చెట్ల నుంచి వచ్చే గాలిని పీల్చేవారుకూడాఅంత ్టిప్రమా దానికిగు రయ్యేఅవ కాశముందనివైద్యుల ఎహెచ్చరిస్తున్నారు. మొక్కలు.. మానవులపై తీవ్ర ప్రభావంమనిషి ఆరోగ్యంపై మొక్కలు ప్రభావం చూపిస్తాయ నివృక్షశాస్త్ర నిపుణులు చెప్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నిరకాల మొక్కలు మనుషుల చర్మం, శ్వాసకోశ వ్య వస్థలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయనిపరిశోధనల్లో రుజు వైంది. పార్థీ నియ ంం, పొద్దుతిరుగుడు, ఉమ్మెత్త వంటి పుప్పొడి రేణువులు తాకడం వల్లకొంతమందికి స్కిన్ అలర్జీ వస్తుంది. వాటి వాసన పీల్చినప్పుడుశాసనాళాలు, ఊపిరితిత్తుల్లోకొన్ని రసాయినాలు విడుదలై శ్లేష్మం పెరిగి కఫం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటుంది. వైద్యపరిభాషలో దీన్ని 'అలర్జిక్ బ్రాంకైటిస్‌ఖి, బ్రాంకిల్ హైపర్ రియాక్టివిటీ అంటారు. కోనోకార్పస్ చెట్ల పుప్పొడిచాలా ప్రమాదకరమని, వీటివల్ల చర్మ, శ్వాసకోశవ్యాధులు, రక్తపోటు, గుండెపోటువంటివితలెత్తవచ్చువంటున్నారు. అలర్జీ మొదలు కొని..: కోనోకార్పస్ మొక్కవల్ల పక్షులు, కీటకాలకు ఎలాంటిఉపయోగం లేదని గుర్తించారు. సీతాకోక చిలుకలు సైతంవీటి పుప్పొడిని ఆశించవు. పక్షులు గూళ్లు కట్టవు. ఏజంతువూ దీని ఆకులను తినవు. పర్యావరణ వ్యవస్థలోఈ మొక్కతో ఎలాంటిఉపయోగంలేకపోగాదుష్ప్రభావాలు కలుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వీటిని పట్టణాల్లో, గ్రామాల్లో పెంచడం వల్ల వేర్లు లోతుకుపాతుకు పోయి అడ్డువచ్చే నీటి పైపులు, ఇతర ప్రసారతీగల్ని, మురుగు కాల్వల కట్టడాల్ని ధ్వంసం చేస్తున్నట్లుగుర్తించారు. దీని దుష్పరిణామాలను గుర్తించిన రాష్ట్రప్రభుత్వం వీటిని హారితహారం నుంచి మినహాయించింది. నర్స రీల్లో ఈ మొక్కను నిషేధిస్తూ అన్ని జిల్లాల అన్ని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది. క్షేత్ర స్థాయిలో ఈ ఆదేశాలు సరిగా అమలు కావడం లేదని తెలుస్తోంది. దీంతో పోచపల్లి మండలం నుంచి భీమనపల్లి గ్రామానికి వెళ్లి రోడ్డు ఇరువైపులా ఈ ప్రమాదకరమైన కోను కార్పస్ మొక్కలు ఏపుగా పెరుగుతూనే ఉన్నాయి. నిత్యం ఇదే రోడ్డు గుండా ప్రభుత్వ అధికారులు రవాణా చేస్తుండడం గమనార్హం. అలాగే ఇదే మండలంలోని పోచంపల్లి నుంచి జూలూరుకు వెళ్లే రోడ్డుకిరువైపున చెట్లు పెరుగుతున్నాయి. యాదాద్రి జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అనేక వెంచర్లలో ఈ ప్రాణాంతకమైన కోనో కార్పస్ చెట్లు ఏపుగా పెరుగుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. గుండాల మండల కేంద్రం నుంచి ప్రభుత్వ కార్యాలయా ల కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఈ కోనో కార్పస్ మొక్కలు వేపుగా పెరుగుతూనే ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిత్యం ప్రజలకు ప్రాణాంతకంగా మారిన కోనో కార్పస్ చెట్లను తొలగించేందుకు ఏ మేరకు చొరవ చూపుతుందో వేచి చూడాల్సి ందే.

# సన్నబియ్యం పంపిణీ పథకం దేశానికే ఆదర్శం

**- హుజూర్‌నగర్, కోదాడ నుంచి జన సమీకరణ చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్ధేశం**

**- అభివృద్ధిలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే గొప్పగా మారుస్తున్నా**

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఉగాది పండుగ రోజు హుజూర్‌నగర్ వేదికగా ప్రారంభించనున్న పేదలకు రేషన్ ద్వారా సన్నబియ ్యం పంపిణీ పథకం స్వతంత్ర భారతదేశం లోనే ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రారంభిస్తుందని పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రె డ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కోదాడ- హుజూర్‌నగర్ నియోజకవర్గాల ముఖ్య నాయకుల, కార్యకర్తలతో సిఎం బహిరంగసభ సన్నాహక సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో రేషన్‌షాప్‌ల ద్వారా అందిస్తున్న దొడ్డుబియ్య ం లబ్దిదారులు, రేషన్ డీలర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండటంతో ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేకంగా ఆలోచించే విధంగా కృషి చేసి రాష్ట్రంలో ఉన్న 2 కోట్ల 81 లక్షల పేద ప్రజలకు 6 కేజీల చొప్పున ఇచ్చేందుకు నిర్ణయం తీసుకొని తెలుగువారి పండుగ నూతన సంవత్స రం ఈ పథకాన్ని హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడం ఆ శాఖ మంత్రిగా ఎంతో సంతోషపడుతున్నానని ఇది హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా గెలిపించినందు కు బహుమానంగా అందిస్తున్నానని అన్నారు. రైతులకు సన్నధాన ్య ం రూ.2,800లకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైస్ మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ ద్వారా తిరిగి సన్నబియ ్యం అందించేలా ప్రభుత్వం రూ.7 నుంచి 8 వేల కోట్లు ఈ పథకానికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఒకవైపు రైతులకు మద్దతు ధర, మరోవైపు అదే సన్నరకం ధాన్యం బియ్యంగా మార్చి పేదలకు అందించడం కోసం ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం కోసం కొత్త రేషన్ కార్డు లు ఏప్రిల్ నుంచి అందించేలా కృషి చేసి మరో 30 లక్షల మందికి సన్నబియ్య ం పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని పంట పొలాలకు నీరందించేందుకు కోట్లాది రూపాయలతో లిఫ్ట్‌లు ఏర్పాటుతోపాటు పాత లిఫ్ట్‌ల మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో విదా ్యభివృద్ధిలో భాగంగా రూ.2 71 కోట్లతో నియోజకవర్గంలోని గడ్డిపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ ్స నిర్మాణంకు నిధులు మంజూరు చేసి పనులు జరుగుతున్నాయని తెలిపారు. జూనియర్ కళాశాల కు రూ.7.05 కోట్లు, డిగ్రీ కళాశాలకు రూ.4.05 కోట్లు అభివృద్ధి కోసం కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఫణిగిరి గట్టు వద్ద ఐటిఐ కళాశాల, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గట్టు వద్ద 2,160 ఇండ్లు పనులు పూర్తి కాగానే పేదలకు అందిస్తూ మరో 3, 500 ఇండ్లు త్వరలోనే మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. రూ.6 కోట్లతో ప్రధాన రహదారి రాజీవ్‌సెంటర్ నుంచి ఫణిగిరి గట్టు వరకు రహదారి నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించడానికి నిధులు మంజూరు చేశానని, త్వరలోనే పనులు చేపడతారని తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో రూ.50 కోట్లతో మట్టపల్లి కృష్ణానదిపై వంతెన నిర్మించి తెలంగాణ- ఆంధ్ర సరిహద్దులను కలుపుతూ రహదారి మార్గం సుగమం చేసినట్లు తెలిపారు. హుజూర్‌నగర్ నుంచి మఠంపల్లికి వెళ్లే రహదారి డబుల్ రోడ్డుగా మారుస్తూ నిర్మాణం కోసం రూ.20 కోట్లు మంజూరు చేశానన్నారు. . సభకు వచ్ ్చ మహిళలకు ప్రత్యేక బస్ సౌకర్యం, భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు కు టుంబాలతో సహా ఈ సభకు హాజరు కావాలని ప్రేమతో ఉత ్మ్ అన్నగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ అధ్యక్షతన జరిగి న ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, నాయకులు యరగాని నాగన్నగౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, చక్కెర వీరారెడ్డి, సాముల శివారెడ్డి, పందిరి నాగిరెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మంజునాయక్, గుండు రామాంజి గౌ డ్, సైదామేస్త్రీ, నిజాముద్దీన్, మజీద్, అజీజ్‌పాషా, ముశం సత ్యనారాయణ, గొట్టె రామయ్య, జక్కుల మల ్లయ్య, సం పత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ముడెంగోపిరెడ్డి, వంటిపులి శ్రీను, కృష్ణగౌడ్, బచ్చలకూరి బాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ చేయాలి

**తహసిల్దార్ శ్రీకాంత్**

*మోతె.. మార్చి 27 ప్రభాతవార్త..*



రేషన్ షాప్ లలో మామిడి తోరణాలు, పూల దండలు కట్టి పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ చేయాలని తహసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రం లో సన్న బియ్యం పంపిణీ గురించి రేషన్ డీలర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉగాది రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఏప్రిల్ 1 నుండి ప్రతి రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వం పేదలందరికీ సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేసి ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం ఇస్తుందని ఎట్టి పరిస్థితుల్లో సన్నబియ్యం స్థానం లో దొడ్డు బియ్యం ఇవ్వకూడదని సన్నబియ్యం నీలిరి(పోర్ట్ ఫైడ్ రైస్ కేరల్స్) పోషకాలతో కూడిన గుళికలు ఉంటాయని ప్రజలకి డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈపాస్ మిషన్ ద్వారా రేషన్ కార్డు లో ఎంత మంది ఉంటే అంత మందికి మనిషికి 6 కేజీ ల చొప్పున ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి లావణ్య, సీనియర్ అసిస్టెంట్ సుజీత్ కుమార్, డీలర్ల అధ్యక్షుడు విక్రమ్, రామకోటయ్య, నారాయణరెడ్డి ,ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు